కర్నూలు | నంద్యాల
వార్త
29 డిసెంబర్ . 2024 ఆదివారం పేజీలు 4


## బనగానపల్లె కోర్టు భవనాన్ని పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**బనగానపల్లె, డిసెంబర్28, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్డీ శనివారం సాయంకాలం కోర్టు భవనములను పరిశీలించారు. కాగా గత 120 సంవత్సరాల క్రితం అప్పటి నవాబుల కాలంలో నిర్మించిన ఈ కోర్టు భవనాన్ని పరిశీలించారు. ముఖ్యంగా కోర్టు భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఇటీవల కాలంలో పరిపాలన సౌలభ్యం కొరకు తీవ్ర ఇబ్బందిగా ఉందని న్యాయవాదులు గత వారంలో ప్రత్యక్షంగా కలిసి జిల్లా న్యాయమూర్తి కోర్టు భవనం శిథిలావస్థకు చేరుకున్న అంశాన్ని దృష్టికి తీసుకువచ్చారు. కాగా న్యాయవాదుల కోరిక మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు ఇన్‌చార్జ్ న్యాయమూర్తి అబ్దుల్ రహీమాన్ ఆధ్వర్యంలో కోర్టు భవనాన్ని పరిశీలించారు. గతంలో నవాబుల కాలంలో నిర్మించిన భవనాన్ని ఆర్కియాలజి వారు స్వాధీనం చేసుకోవడంతో వాటిని శిథిలం చేయకుండా పక్కన ఉన్న స్థలంలో కోర్టు భవనంలో నిర్మించాలని ఆర్అండ్‌బీ శాఖ అధికారులు రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి సంబంధించిన ఎస్టిమేషన్‌ను పరిశీలించారు. కోర్టు భవన నిర్మాణం ఆలస్యమైతే ఎక్కడైనా ప్రభుత్వ కార్యాలయంలో ఖాళీ ఉంటే వాటిని పరిశీలించి వాటిలో కోర్టు పరిపాలన నిర్వహించాలని బార్ న్యాయవాదులకు సూచించారు. ముఖ్యంగా పాత భవనం కాగా మిగిలిన విస్తీర్ణం ఎంత ఉందో తెలుసుకుని వీటిని పూర్తిగా నివేదిక రూపంలో జిల్లా న్యాయస్థానానికి పంపాలని అక్కడ ఉన్న సీనియర్ న్యాయవాదులను ఆదేశించారు. బనగానపల్లె ఇన్‌చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి అబ్దుల్ రహిమాన్‌తో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఖాజా ఉసేన్, బార్ సెక్రటరీ టి.వెంకటేశం, సీనియర్ న్యాయవాదులు పరుశురామి రెడ్డి, అబ్దుల్‌ఖైర్, యూసఫ్ ఉసేన్, జె.ఎన్.ప్రసాద్, బాబావలి, శ్రీనివాసమూర్తి, రఘురామిరెడ్డి, టి.ఎం.డి.ఆజామ్ ఉసేన్, అల్లావుద్దీన్, జాకీరు ఉసేన్, అబ్బాస్, ఇర్ఫాన్, అబ్బాస్ రఫి, బాషా, మహమ్మద్ బాషా,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## 77 చెరువుల నింపడంలో.. ఇరిగేషన్ అధికారులు విఫలం

**- జడ్పీ సర్వసభ్య సమావేశంలో వాడివేడిగా చర్చ**

**కర్నూలు రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ఈఏడాది వర్షాలు వరదలు పుష్కలంగా ఉన్నా ఉమ్మడి జిల్లాలోని 77 చెరువులు, రిజర్వాయర్లు నింపడంలో ఇరిగేషన్ అధికారులు విఫలం చెందారని జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తన ఒక్కరిది కాదని సామాన్యప్రజల ఆవేదనగా వ్యక్తం చేశారు. శనివారం కర్నూలు జిల్లా పరిషత్ మినీ సమావేశ మందిరంలో జడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన జడ్పీస్థాయి సంఘ సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా స్థాయి సంఘ సమావేశాలకు సంబంధించిన అధికారులను తమ నివేదికలను నివేదించారు. వీటిపై జడ్పీటిసి సభ్యులు వారి అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అనంతరం జడ్పీచైర్మన్ మాట్లాడుతూ ఈసంవత్సరం శ్రీశైలం రిజర్వాయర్ నుండి దాదాపు 2 వేల టిఎంసిల నీరు వృధా అయిన ఉమ్మడి కర్నూలు జిల్లాలో తాగు సాగు నీటికి అవసరాల నిమిత్తం 6 టిఎంసిల నీరును నిల్వచేసుకోలేకపోవడం ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందన్నారు. అనంతరం కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కర్నూలు పార్లమెంటు పరిధిలో కేంద్రీయ విద్యాలయాలు లేవని, ఆదోని, కర్నూలు ప్రాంతల్లో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపితే కేంద్రంతో తాను మాట్లాడి మంజూరుచేసేందుకు కృషిచేస్తానని తెలిపారు. అనంతరం నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ..

2లో



## ఇటుక దందా..ఇష్టారాజ్యం..!

- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న.. ఇటుకల బట్టీలు
- నిబంధనలకు విరుద్ధంగా.. వ్యాపారం
- పట్టించుకోని అధికారులు

చట్టాలు ఎన్ని వచ్చినా అక్రమార్కులకు చుట్టాలుగానే మారుతున్నాయి. అక్రమాలను అరికట్టాల్సిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో అవినీతి పరుల ఆగడాలు మూడు ఇటుకలు..ఆరు బట్టీలుగా కొనసాగుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా ఇటుక బట్టీలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. భూ పరిరక్షణ చట్టం 129-12 లో పేర్కొన్నట్లుగా వ్యవసాయానికి పనికి రాని భూముల్లో ఇటుక బట్టీలు నిర్వహించాలి. అయితే గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా పంట భూముల్లోనే ఇటుకల బట్టీలు ఏర్పాటు చేస్తున్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని అధికారులకు మామూళ్లు చెల్లించి అడ్డదారుల్లో బట్టీలు నిర్వహిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు.



**ఎమ్మిగనూరు క్రైం, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండలంలోని పట్టణ శివారులో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీ వ్యాపారులు దందా నిర్వహిస్తున్నారు. రోజు రోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఇటుక బట్టీలు కార్మికుల బతుకులను ఛిద్రం చేస్తుండడంతో పాటు జీరో వ్యాపారం జోరుగా సాగుతున్నట్లు సమాచారం. అక్రమంగా వ్యాపారం నిర్వహిస్తున్న వ్యక్తులు బట్టీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. కొందరు ఏలాంటి అనుమతులు లేకుండా వ్యాపారం కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారులు నిబంధనలు ఉల్లంఘించినప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మిగనూరుపట్టణ శివారులో, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మొత్తం 30కు పైగా ఇటుక బట్టీలు నడుస్తున్నట్లు సమాచారం. అయితే స్థానిక అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారే తప్ప ఇటుకల బట్టీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**- యథేచ్ఛగా వ్యాపారం..!**

ఎమ్మిగనూరు పట్టణ శివారు, మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో వ్యవసాయ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా బట్టీలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములకు వినియోగిస్తే నాలా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. వ్యాపారులు పన్నుల చెల్లింపును పట్టించుకోవడం లేదు. కాలుష్య నియంత్రణ, భూగర్భ జల వనరులు, పంచాయతీలు, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ అనుమతులు తీసుకొవాల్సి ఉంటుంది. కొందరు ఏలాంటి అనుమతులు లేకుండానే వ్యాపారులు సాగిస్తున్నారు. వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతూ చురువులు, వాగులు, ప్రభుత్వ స్థలాల నుంచి ఇటుకలకు అవసరమైన మట్టిని సేకరిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వానికి ఏలాంటి రాయల్టీ చెల్లించడం లేదని తెలుస్తోంది. దాదాపు లక్షలు విలువ చేసే మట్టిని ఇటుకల బట్టీలకు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో పాటు అటవీ ప్రాంతం నుండి కట్టెలను సేకరించి ఇటుకలను కాల్చడానికి వినియోగిస్తున్నట్లు సమాచారం. కొన్ని ఇటుకల బట్టీలు రోడ్డు పక్కనే ఏర్పాటు చేసుకొవడంతో ఇటుకలను కాల్చేటప్పుడు వచ్చే పొగ, దుమ్ము వల్ల వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడ చోటు చేసుకున్నాయి.

• వివరాలు 2లో

## పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య..!



**కొత్తపల్లె, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** పురుగుల మందుతాగి ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఎం లింగాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లింగాపురం గ్రామానికి చెందిన నడిపి మారెన్న (68) తనకున్న ఐదు ఎకరాల పొలంతో పాటు మరో 15 ఎకరాల పొలం కౌలుకు తీసుకొని వివిధ పంటలు సాగుచేసేవారు. గత నాలుగు సంవత్సరాల నుండి వరుసగా నష్టాలు రావడంతో రూ.10 లక్షలు అప్పుచేశారు. గత ఏడాది మూడు ఎకరాల పొలం అమ్మి కొంతమేర అప్పు కట్టారు. మిగిలిన రెండు ఎకరాలు మరో మూడు ఎకరాల పొలం కౌలుకు తీసుకొని వివిధ పంటలు సాగుచేశారు. ఈఏడాది అకాలవర్షాలకు తీవ్ర నష్టం రావడంతో మనస్థాపానికి గురై ఇంటో ఏవరు లేని సమయంలో శుక్రవారం రాత్రి పురుగుల మందు సేవించారు. గమనించిన కుటుంబీకులు కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం మృతిచెందాడు. మృతుడి కుమారుడు అలెన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ బాబాఫకృద్దీన్ తెలిపారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ ఉమారాణి వ్యవసాయ అధికారి మహేష్‌లు గ్రామానికి చేరుకొని మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలు వివరాలు సేకరించారు.



## వైసీపీ నాయకులకు.. ఏమైంది ?

**: విద్యుత్ చార్జీలే పెంచలేదు.. నిరసనలెలా తెలుపుతారు..**
**: విరుచుకుపడిన తెదేపా నాయకులు**




**నందికొట్కూరుటౌన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** ప్రజలు ఇచ్చిన తీర్పుతో వైసీపీ నాయకులు తేరుకోలేకపోతున్నారని, అందుకే విచిత్రంగా విద్యుత్ చార్జీలు పెంచారంటూ ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు తెలియజేస్తున్నారని, అసలు రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ చార్జీలు పెంచలేదని, వైసీపీ నాయకుల తీరు విడ్డూరంగా ఉందంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు విరుచుకుపడ్డారు. శనివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెదేపా సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి వీరం ప్రసాదరెడ్డి, మాండ్ర సురేంద్రనాథరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, ఏపి రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లుయాదవ్, మిడుతూరు మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు భాస్కరరెడ్డిలు మాట్లాడారు. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఎక్కడా కూడా విద్యుత్ చార్జీలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయలేదన్నారు. కనీసం చార్జీలు పెంచనున్నామని సంబంధిత శాఖ మంత్రి ప్రకటన కూడా చేయలేదన్నారు. కానీ వైసీపీ నాయకులు కనీస అవగాహన కూడా లేకుండా విద్యుత్ చార్జీలు పెంచారంటూ నిరసనలకు దిగడం శోచనీయమన్నారు. నిజం చెప్పాలంటే నిరసన కార్యక్రమానికి హాజరైన వైసీపీ నాయకులకే ఈ విషయం అర్థం కాలేదని, విద్యుత్ చార్జీలు పెంచకున్నా నిరసన ఎలా తెలియజేయాలా అని అలోచనలో పడ్డారన్నారు. చార్జీలు పెంచకుండా నిరసన తెలియజేస్తున్న వైసీపీ నాయకులను చూసి ప్రజలు నవ్వుకున్నారన్నారు. గతంలో కూడా తెదేపా అధికారంలో ఐదేళ్ల కాలంలో ఎన్నడూ విద్యుత్ చార్జీలు పెంచలేదన్నారు. తెదేపా మిగులు విద్యుత్‌ను చేతికందిస్తే వైసీపీ హయాంలో విద్యుత్ కొనుగోలు పేరుతో కోట్ల రూపాయల అప్పులు చేసి విద్యుత్ రంగాన్ని అతలాకుతలం చేశారన్నారు. తమ బండారం ఎక్కడ బయటపడుతుందోననే భయంతో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విధి లేక తప్పనిసరి పరిస్థితుల్లో నిరసన కార్యక్రమం చేపట్టి వైసీపీ నాయకులు నవ్వుల పాలయ్యారన్నారు. వైసీపీ హయాంలో లక్షల రూపాయలు ఖర్చు చేసి రైతులు బోర్లు వేసుకుంటే వారికి కనీసం విద్యుత్ కనెక్షన్ కూడా ఇవ్వలేకపోయారన్నారు. వైసీపీ హయాంలోనే విద్యుత్ చార్జీలు పెంచారనే విషయం ఆ పార్టీ నాయకులు గుర్తు తెచ్చుకోవాలన్నారు. ప్రజలు వైసీపీని దూరం పెట్టి ఆరు నెలలవుతున్నా ఆ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ఈవిఎంల పేర్లు చెబుతున్నారని, ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించాల్సింది పోయి ఈవిఎం పేర్లే తలస్తున్నారని, అది వారి విజ్ఞతకే వదిలేశామన్నారు. మాజీ ముఖ్యమంత్రి ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని, అసెంబ్లీకి రాకుండా ఎక్కడో బెంగళూరులో వ్యాపార లావాదేవీలు చేసుకునేందుకే పరిమితమై ఇక్కడ సమస్యలు సృష్టిస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్యల అధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. వైసీపి హయాంలో ఐదేళ్లలో ఒక్క సీసీ రోడ్డు నిర్మాణం కూడా చేపట్ట లేదని, ఇపుడు ప్రతి గ్రామంలో రెండు నుంచి మూడు కోట్ల రూపాయలతో గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణం ఎంతో వేగవంతంగా జరుగుతుందన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ అశోక్, తెదేపా నాయకులు దేశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంలేనిదే ప్లాస్టిక్ రహిత సమాజాన్ని తీసుకురావడం సాధ్యంకాదు - మంత్రి బీసీ

- మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి బీసీ ఇందిరారెడ్డిల ఆధ్వర్యంలో ప్లాస్టిక్‌ను నిర్మూలించాలంటూ మెగా ర్యాలీ
- మెగా ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా
- మహిళలు కలిసికట్టుగా తమ ఇంటి నుంచే ఈ ఉద్యమాన్ని మొదలుపెట్టాలని పిలుపునిచ్చిన మంత్రి



**బనగానపల్లెరూరల్, డిసెంబర్28, ప్రభాతవార్త:** ప్రజల సహకారంలేనిదే ఎలాంటి కార్యక్రమాలైనా విజయవంతం చేయలేమని అదే విధంగా ప్లాస్టిక్ రహిత సమాజాన్ని తీసుకురావాలంటే ప్రజల సహకారం ఎంతైనా అవసరమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం నుండి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆయన సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డిల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్మూలనకై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మెగా ర్యాలీని నిర్వహించారు. ఈ మేరకు ప్లాస్టిక్ రహిత బనగానపల్లె లక్ష్యంగా నా బనగానపల్లె నా ఆరోగ్యం పేరుతో నిర్వహించిన మెగా ర్యాలీలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణాలతోపాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ మెగా ర్యాలీకి వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, విద్యార్థులు, యువకులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా నినాదాలతో ర్యాలీని హోరెత్తించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా ఏకే అనిల్ టీమ్ వారు చేసిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. అదే విధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యం అందరిని అలరించింది. వారిని ప్రోత్సహిస్తూ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి రూ.10వేలు వారికి బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ తన సతీమణి బీసీ ఇందిరారెడ్డి ఈ కార్యక్రమం ప్రారంభించిన తొలినాళ్లల్లో ఎంతవరకు దీని తీసుకువెళ్లగలమని ఆలోచన ఉన్నప్పటికి ఆమె ఎంతో పట్టుదలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల్లో అవగాహన తీసుకురావడం ప్రతి మహిళకు ఇది ఎంతో స్ఫూర్తిదాయకమని మంత్రి బీసీ అన్నారు. నేడు ఏదైనా కార్యక్రమాన్ని ప్రారంభించడం తేలిక అని దాన్ని విజయవంతం చేయడం అంత ఈజీ కాదన్నారు. మనకు ఎన్నైనా కోర్కెలు ఉండవచ్చు కాని ప్రజల సహకారంలేనిదే ఏ కార్యక్రమాన్ని కూడా ఏ ఒక్కరు చేయలేరని ఏ ప్రభుత్వం విజయవంతం చేయలేదన్నారు. ప్రజల సహకారం ఉన్నప్పుడే నా బనగానపల్లె నా ఆరోగ్యం విజయవంతమవుతుందన్నారు. నేడు బనగానపల్లె ప్రజల్లో వచ్చిన మార్పు నాకు ప్రతిక్షణం కనిపిస్తుందని మంత్రి అన్నారు. దీనికి రెండున్నర నెలలుగా బీసీ ఇందిరారెడ్డితోపాటు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య సహకారం అందరిని కలిసి ఈ ఉద్యమాన్ని ఎంతో గొప్పగా ముందుకు తీసుకువెళ్లడం...

• వివరాలు 2లో

## దళారుల మాటలు నమ్మి.. మోసపోకండి

**పారదర్శకంగా పోలీసు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు.. : కర్నూలు జిల్లా ఎస్పీ**



**కర్నూలు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** మోసగాళ్లు, దళారుల పట్ల అప్రమత్తంగా ఉంటూ మోసాల బారిన పడవద్దని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ కానిస్టేబుల్ అభ్యర్థులకు శనివారం తెలిపారు. ఎవరైనా మోసాలకు పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. దళారులు, మోసగాళ్లు ఎవరినైనా సంప్రదిస్తే డయల్ 100 కు గాని లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు.ఫిర్యాదు చేసిన లేదా సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు. అభ్యర్థులు వారికి కేటాయించిన నిర్ణీత సమయాలలో మాత్రమే ఉదయం 5 గంటల నుండి 10 గంటల లోపు కర్నూలు ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ లోకి చేరుకోవాలన్నారు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే కానిస్టేబుల్ అభ్యర్థులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. కర్నూలు ఉమ్మడి జిల్లాలో మొత్తం 10,143 మంది అభ్యర్థులు హాజరవుతున్నారన్నారు. ప్రతి రోజు 600 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. దేహదారుఢ్య పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే కర్నూలు జిల్లా పోలీసు యంత్రాంగం తరఫున చేసినట్లు జిలా ఎస్పీ తెలిపారు. దేహ దారుఢ్య పరీక్షలకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నట్లు, పరీక్షలు నిర్వహించే ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని, డబ్బులు ఇవ్వమని ప్రచారం చేసే వారి యొక్క సమాచారాన్ని డయల్ 100 కు గాని / డయల్ 112 గాని లేదా స్థానిక పోలీసు వారికి లేదా కర్నూలు జిల్లా పోలీసు వాట్సప్ నెంబర్ 7777877722 లేదా 9121101100 కు తెలియజేయస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## భూ..సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించాలి



**నంద్యాల, డిశంబరు 28, ప్రభాతవార్తప్రతినిధి** లింగంబోడు గ్రామంలో దేవుని మాన్యం భూములకు సంబంధించిన సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు పెట్టుబడులు శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. నేడు మంత్రి క్యాంపు కార్యాలయంలో.. బనగానపల్లె నియోజకవర్గంలోని అవుకు మండలం, లింగంబోడు గ్రామానికి చెందిన పలువురు మంత్రిని కలిసి తమ సమస్యను విన్నవించుకోవడం జరిగింది. లింగంబోడు గ్రామంలో చెన్నకేశవస్వామి ఆలయ భూముల రికార్డులను స్థానిక నాయకులు తారుమారు చేసి తమ పేరు మీద రాయించుకున్నారని గ్రామస్థులు మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది.. లింగంబోడు గ్రామంలోని సర్వే నెంబర్ 50 లోని 7 ఎకరాల 34 సెంట్ల భూమిని సబ్ డివిజన్ చేసి ముగ్గురు పేర్ల మీద ఆన్ లైన్ లో నమోదు చేయించుకున్నారని వారు ఫిర్యాదు చేశారు.. గ్రామస్తులు అంతా కలిసి మూకుమ్మడిగా వచ్చి ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కోరడం జరిగింది. దేవుడు మాన్యం భూములు దేవుడికే చెందాలని గ్రామస్తులు చెప్పడంతో.. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యపై సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడిన మంత్రి.. వారంలోపు సమస్యను పరిష్కరించి, ఆలయ భూములను దేవుడికి చెందేలా నిర్ణయం తీసుకోవాలని సూచించడం జరిగింది.

## శిథిలావస్థ కల్వర్టుల పునర్నిర్మాణానికి చర్యలు



**కర్నూలు మున్సిపల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** నగరంలో శిథిలావస్థకు చేరిన కల్వర్టుల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అధికారులను అదేశించారు. శనివారం ఆయన బుధవారపేటలోని పలు కాలనీల్లో పర్యటించి స్థానికులతో కలియతిరిగి సమస్యలు తెలుసుకున్నారు. చేపల గుంత మైదానంలో చేపట్టిన గ్రావెల్ నడకబాట వంటి అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజల ఉపయోగంలోకి తీసుకురావాలని అదేశించారు. కాల్వల్లో నీరు ప్రవాహానికి తక్కువ సామర్థ్యం ఉన్న కల్వర్టుల పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ అదేశించారు. కొళాయి కనెక్షన్ కోసం రహదారులపై తీసిన గుంతలపై ప్యాచ్ వర్కు పనులు చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ అంజాద్ బాష, ట్రైనీ ఏఈ రాంమోహన్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి బీసీ

**బనగానపల్లె, డిసెంబర్28, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధి కారిణి జి.కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి, ఆలయ అర్చకులు ప్రదీప్ కుమార్ శర్మ, గ్రామస్తులు లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇటుక దందా..ఇష్టారాజ్యం..!

(మొదటి పేజీ తరువాయి ) :

**- కార్మికులకు దక్కని భరోసా..!**

ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులకు ఏలాంటి భరోసా లేకుండా పోయింది. ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ డబ్బులకు తీసుకువచ్చి వారితో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. ముందుగా కొంత డబ్బు వారికి అడ్వాన్స్ గా ఎరవేసి తక్కువ వేతనంతో ఎమ్మిగనూరు పట్టణంలో పుట్టగొడుగుల్లా వెలసిన ఇటుకల బట్టీల్లో పని కల్పిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పనిచేసే ప్రతి కార్మికుడికి, కార్మికురాలికి బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీయాలి. కార్మికులు ఎక్కడైతే పనిచేస్తారో అక్కడ రేకులతో షెడ్డు నిర్మాణం, స్నానం చేయడానికి మరుగుదోడు తాత్కలికంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కార్మికుల పిల్లలు చదువుకు దూరంగా కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. వారానికి ఒకసారి ఖర్చుల కోసం సామాగ్రికి కొంత డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. నెల తరువాత వారు పనిచేసిన వేతనానికి చెందిన డబ్బులు చేతికి లేదంటే వారు తీసిన బ్యాంకు ఖాతాలోకి తప్పనిసరిగా జమచేయాలి. నిబంధనలకు విరుద్దంగా జరుగుతున్న ఇటుకల బట్టీల వ్యాపారంపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకొవాల్సిన అవసరముంది. కాని ఇటుకల బట్టీల వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇటుకల బట్టీ యాజమాన్యం ఆడిందే ఆట..పాడిందే పాటగా తయారైయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎమ్మిగనూరు పట్టణ శివారులో నిబంధనలకు విరుద్దంగా ఉన్న ఇటుకల బట్టీలపై చర్యలు తీసుకొవాలని ప్రజలు కోరుతున్నారు.

**- రోడ్డు పక్కనే ఉన్న ఇటుక బట్టీలను తొలగించాలి:- సురేంద్రబాబు (పిడిఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు)**

ఎమ్మిగనూరు పట్టణ శివారు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఇటుకల బట్టీలు రోడ్డు పక్కనే ఏర్పాటు చేసుకొవడంతో ఇటుకలను కాల్చేటప్పుడు వచ్చే పోగ, దుమ్ము వల్ల వాహనదారులు ప్రయాణించేటప్పుడు వారి కళ్లలో పడి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. పుట్టగొడుగుల్లా ఏర్పాటు చేసుకున్న ఇటుకల బట్టీల నందు కార్మికులకు ఏలాంటి మౌళిక వసతులు కల్పించకుండా వారితో వెట్టిచాకీరి చేయించుకుంటున్నారు. కార్మికుల పిల్లులను పాఠశాలలకు పంపకుండా చిన్న పిల్లలతో కూడ పనులు చేయించుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పక్కనే ఏర్పాటు చేసిన ఇటుకల బట్టీలను తొలగించాలి.

**- అనుమతులు తప్పనిసరి..గంగిరెడ్డి మునిసిపల్ కమిషనర్**

ఎమ్మిగనూరు పట్టణంలోని ఆయా శాఖల నుంచి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలపై గతంలో తనిఖీలు నిర్వహించాం. ఇటుక బట్టీల పరిసర ప్రాంతాలను పరిశీలించి ఆయా శాఖల నుంచి ఇటుక బట్టీల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, అప్పటి వరకు బట్టీల నిర్వాహకులు ఇటుకలను తయారు చెయ్యకూడదని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇటుక బట్టీల్లో కార్మికులకు మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని, కార్మికుల పిల్లలను పనిలో పెట్టకోకుండా బడిలో చేర్చాలని హెచ్చరించడం జరిగింది. అధికారుల ఆదేశాలను భేఖాతర్ చేసి అనుమతులు లేకుండా ఇటుకలను తయారు చేస్తే ఇటుక బట్టీల నిర్వాహకులపై చర్యలు తప్పవన్నారు.

## ప్రజల సహకారంలేనిదే ప్లాస్టిక్ రహిత సమాజాన్ని తీసుకురావడం సాధ్యంకాదు - మంత్రి బీసీ

**(మొదటి పేజీ తరువాయి ) :** జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి తమకు సహకరించమని కోరినప్పుడు వారంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమన్నారు. బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ నా బనగానపల్లె నా ఆరోగ్యం లక్ష్యంగా ప్లాస్టిక్ పై అవగాహన కోసం నిర్వహించిన కార్యక్రమాల ద్వారా నేడు చాలా మంది విద్యార్థుల్లో సైతం మార్పు కనిపిస్తుందన్నారు. నేడు ఏ స్కూల్‌కు వెళ్లినా విద్యార్థుల నుంచి స్పందన వస్తుందన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చే నష్టాల గురించి అవగాహన కల్పిస్తున్న విషయాలు విన్నప్పుడు నిజంగా ఈ కార్యక్రమం విజయవంతమైందని భావించామన్నారు. నేడు ప్లాస్టిక్ వంటి వ్యర్థాలను తిని ఆవులు, గేదెలు వంటి జంతువులు సైతం చనిపోయే పరిస్థితి నెలకొందన్నారు. నేడు విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన వ్యాధుల బారినపడే ప్రమాదం కూడా లేకపోలేదన్నారు. గతంలో అతి స్వల్పంగా ఉన్న క్యాన్సర్ ఆసుపత్రులు ఈ రోజు ఇంత పెద్దఎత్తున పెరుగుతున్నాయంటే క్యాన్సర్ బాధితుల సంఖ్య ఇంత భారీగా పెరుగుతుందని అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రామనాథరెడ్డి, ఐ.ఎన్.పక్కీరారెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు, రాయలసీమ సలాం, టిప్‌టాప్ కలాం, వెల్‌కమ్ అల్తాఫ్, సంఘం హోటల్ హైదర్, జక్కా శ్రావణ్‌కుమార్, ఎస్టీసెల్ కృష్ణనాయక్, ఎర్రబోలు శరత్ కుమార్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, కార్పెంటర్ షబ్బీర్, మౌలాలి, నియాజీ ఉస్సేన్, హర్షద్, టీచర్ నాగరాజు, టీచర్ ప్రతాప్, డోన్ ఆర్డీవో, డోన్ డీఎస్పీ శ్రీనివాసులు, పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్, రూరల్ సీఐ మంజునాథరెడ్డి, తహసీల్దార్ నారాయణరెడ్డి, ఈవోఆర్డీ సతీష్ కుమార్‌రెడ్డి, ఎంపిడివో బి.వి.రమణ, కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, పెద్దఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీసీ కుటుంబ అభిమానులు, పట్టణ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 77 చెరువుల నింపడంలో.. ఇరిగేషన్ అధికారులు విఫలం

**(మొదటి పేజీ తరువాయి ) :** అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయని సొంత భవనాలకు నిధులు మంజూరు అయిన ఎందుకు నిర్మించడం లేదని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. మీ నిర్లక్ష్యం కారణంగా నిధులు వృదా అయ్యే అవకాశం ఉందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులను సంప్రదించడం లేదని ఇలానే చేస్తే ప్రజలకు నష్టం జరుగుతుందన్నారు. తాము కూడ చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. కొత్తపల్లి మండలంలో హాస్టళ్లు, షాదిఖానాల, చర్చిల సమస్యలు అధికంగా ఉన్నాయని సంబంధిత అధికారులు వాటిని త్వరగా పూర్తిచేయాలని సూచించారు. అనంతరం జడ్పీటిసి సభ్యులు అయా మండలాల్లో సమస్యలను సమావేశం దృష్టికి తెచ్చారు. చివరిగా జిల్లా పరిషత్ 2025-26సవరణ బడ్జెట్‌ను జడ్పీ డిప్యూటి సిఈఓ కె వెంకటసుబ్బారెడ్డి ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా అదమోదం తెలిపారు. సమావేశానికి ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి సభ్యులు, అధికారులు సంతాపం తెలిపారు. ఈసమావేశంలో జడ్పీవైస్ చైర్మన్ పి దివ్య, జడ్పీ సిఈఓ నాసరరెడ్డి, డిప్యూటి సిఈఓ కె వెంకటసుబ్బారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి శాంతికళ, వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వర్‌రావు, పిఆర్‌ఈఈ మద్దన్న, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్సీ కులగణన జాబితాలో తప్పులు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

-ఏపి ఎమ్మార్పీఎస్



**వెల్దుర్తి, డిసెంబర్28, ప్రభాతవార్త :** గ్రామవార్డు సచివాలయాల్లో ప్రదర్శించిన ఎస్సీ కులగణన జాబితా తప్పుల తడకగా చేసిన అధి కారులపై చర్యలు తీసుకోవాలని ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం డిప్యూటీ తహశీల్దార్ గురుస్వామిరెడ్డికి ఈ విషయంపై ఏపి ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి దాదిపోగు నవీన్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ వెల్దుర్తి 2వ సచివాలయం పరిధిలో ఇంకా అనేక మంది మాదిగల పేర్లు జాబితాలో నమోదు కాలేదన్నారు. దీంతో మాదిగల జనాభా తక్కువగా చూపే ప్రయత్నం కొందరు అధికారులు చేస్తున్నారన్నారు. బిసి కురుబలను ఎస్సీ జాబితాలో మాదాసి కురువ అని కులగణన అధికారులు నిర్ణయించడాన్ని తప్పుపడుతూ ఇలా చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన ఉన్నతాధికారులను కోరారు. బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కన్వీనర్ యల్లక్రిష్ణ, నాయకులు తిరులోకేష్, యల్లరాముడు, రామంజి, హరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**నందికొట్కూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జనవరి 3వ తేదీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లుగా ప్రిన్సిపాల్ డా.ఆర్.సునీత, జిల్లా నైపుణ్యాభి వృద్ధి అధికారి వి.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. శనివారం కళాశాలలో జాబ్ మేళాపై ఫ్లైయర్ విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతు జాబ్ మేళాకు హెట్రో నల్యాబ్, జెప్టో స్విగ్గి ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ప్రతినిధులు పాల్గొంటారన్నారు. జాబ్‌మేళాలో పాల్గొనేందుకు పదవ తరగతి, ఐటిఐ డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, పీజి పూర్తి చేసిన అభ్యర్థులు పాల్నొచ్చునని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ సి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పై అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



**బనగానపల్లెరూరల్, డిసెంబర్28, ప్రభాతవార్త:** సమస్యల పరిష్కారం కొరకు వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వయంగా మంత్రి స్వీకరించారు. అదే విధంగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోసం పెద్దఎత్తున అర్జీల స్వీకరణ కార్యక్రమానికి ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా బాధితుల సమస్యల పై మంత్రి సానుకూలంగా స్పందించి చట్టబద్దంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి అక్కడికక్కడే చక్కదిద్దారు. అలాగే కొన్ని సమస్యల పై చర్చించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన హెచ్‌ఆర్‌పీసీఐ బృందం

**కొలిమిగుండ్ల, డిసెంబర్28, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ఐదవ అంగన్‌వాడీ సెంటర్‌ను హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్ ఆర్.కె.కంబగిరిస్వామి, జిల్లా ఇన్‌చార్జ్ మరియు కడప జిల్లా హ్యూమన్ రైట్స్ బీసీసెల్ చైర్మన్ సంపంగి విజయ్ కుమార్ బృందంతో కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా అంగన్‌వాడీ సెంటర్‌లోని పరిశుభ్రతను పరిశీలించి స్టోర్ రూమ్‌లోని కోడిగుడ్లను పరిశీలించారు. కాసేపు పిల్లలతో మాట్లాడి రోజువారి మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పిల్లలతో కలిసి భోజనం చేసి నాణ్యతను పరిశీలించారు. అంగన్‌వాడీ సెంటర్‌లో టీచర్ త్రివేణి, ఆయా రమాదేవి పిల్లలను ప్రేమాభిమానాలతో చూసుకుంటున్న తీరు పట్ల పిల్లల సవ్యంగా అందుతున్న భోజనం దాని నాణ్యత కోడిగుడ్లు మెనూ ప్రకారం పిల్లలకు అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## బోరు రిపేరు చేసిన సర్పంచ్

**కొలిమిగుండ్ల, డిసెంబర్28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని నాయునిపల్లె రోడ్డులో వెలసిన కాశిరెడ్డినాయన ఆశ్రమంలో గత కొద్ది రోజుల నుండి బోరు రిపేరులో ఉంది. కాశిరెడ్డినాయన దేవాలయానికి నిత్యం భక్తులు వస్తుపోతుంటారు. అక్కడ నీరులేక సమస్య ఉండడంతో సర్పంచ్ శివరాముడు గుర్తించి బోరును శనివారం మెకానిక్, సర్పంచ్ ఇద్దరు కలిసి రిపేరు చేశారు. దీంతో భక్తులకు నీటి సమస్య తీరినట్లయింది. దీంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పవర్ లిఫ్టింగ్‌లో విద్యార్థి ప్రతిభ



**ఎమ్మిగనూరుక్రైం.డిసెంబర్ 28ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి అండర్ 17లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటిలో శ్రీనిలకంఠశ్వర స్వామి పాఠశాల విద్యార్థి ప్రతిభ చాటుకున్నాడు. ఈసందర్భంగా పాఠశాల అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు. విజయవాడ కృష్ణలంకా గవర్నమెంట్ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన పోటిలో కెఎండి వలి 74 కేజీల విభాగంలో సత్తా చాటి కాంస్యని దక్కించుకోన్నాడు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు హరికృష్ణ, మోహన్ యాదవ్, రామాంజనేయులు, వ్యాయమ ఉపాద్యాడు ఎండి అస్లాంలు పాల్గోన్నారు.

## రైతులు ఈకెవైసి తప్పనిసరిగా చేసుకోవాలి సీఈఓ దత్తాత్రేయ

**ఎమ్మిగనూరు రూరల్.డిసెంబర్ 28ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండల పరిధిలోని కడిమెట్ల సహకార సంఘం సోసైటి ద్వారా బుణాలు పొందిన ప్రతి రైతు తప్పనిసరిగా తమ గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయంలో ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ తప్పనిసరిగా తీసుకోని ఈనెల 31 తేదిలోపు ఈకెవైసి చేయించుకోవాలని సీఈఓ దత్తాత్రేయ తెలిపారు. ఈసందర్భంగా శనివారం విలేకర్ల సమావేశంలో సీఈఓ దత్తాత్రేయ మాట్లాడుతూ ఈకెవైసి చేయించకోకుండా ఉన్న రైతులు ప్రభుత్వం ఇచ్చే రాయితీని పొందుటకు అనర్హులుగా అవుతారని కావున్న తప్పకుండా ప్రతి ఒక్క రైతు ఈకెవైసీ చేయించుకోని ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దత్తాత్రేయ, క్లర్క్ రాముడు 9441040772, 9640597597 ద్వారా సమాచారని తెలుసుకోగలరని తెలిపారు.

## 23వ సిపిఎం జిల్లా మహాసభలను జయప్రధం చేయండి

**ఎమ్మిగనూరు.డిసెంబర్ 28ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో సిపిఎం 23వ కర్నూలు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామాంజినేయులు, రాధాకృష్ణ, జిల్లా నాయకులు గురుశేఖర్, గోవిందు, హనుమంతులు పిలుపునిచ్చారు. నేడు, రేపు జరిగే జిల్లా మహాసభలను జయప్రధం చేయాలని పట్టణంలో బైక్ ర్యాలిని నిర్వహించారు. ఈసందర్భంగ వారు మాట్లాడుతూ నేడు 10 గంటలకు కొత్త మున్సిపల్ కార్యలయం నుండి ర్యాలిగా పోస్ట్ ఆఫీస , కూరగాయల మార్కెట్, శ్రీనివాస్ టాకిస్, సోమేశ్వర సర్కిల్ శ్రీ నీలకంఠశ్వర స్వామి దేవాలయం మీదుగా బంగారు బజార్, అంబేద్కర్ విగ్రహంనికి పూలామాల వేసి, సోమప్ప సర్కిల్ నందు సోమప్ప విగ్రహనికి పూలా మాల వేసి అనంతరం తహశీల్దర్ కార్యలయ అవరణంలో భారి బహిరంగ సభకు చేరుకోని కార్యక్రమాలను ప్రారంభిచడము జరుగుతుందని సిపిఎం నాయకులు తెలిపారు. కావునా ప్రతి ఒక్కరు ఈకార్యక్రామంలో పాల్గోని విజయవంతము చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో లక్ష్మి నరసయ్య, అబ్దుల్లా, రమేష్, సిఐటీయు నాయకులు రాముడు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, జిల్లా నాయకులు విజయ్‌లు తదితరులు పాల్గోన్నారు.

## ప్రమాణస్వీకరానికి హాజరైన పట్టణ ప్రముఖులు



**ఆత్మకూరు, డిసెంబర్28, ప్రభాతవార్త:**

ఆర్యవైశ్య నూతన కమిటి సంఘం అధ్యక్షులు నరహరి సత్యనారాయణ ప్రమాణ స్వీకరానికి పట్టణంలో పలువురు ప్రముఖులు హాజరైయ్యారు. ముందుగా రాష్ట్ర, జిల్లా ఆర్యవైశ్య నాయకులతో ఆత్మకూరు సంఘం నాయకుల చేత ప్రమాణ స్వీకారంను చేయించారు. ముందుగా నరహరి సత్యనారాయణ దంపతులను పూలమాలతో దుశ్శాలవతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నంద్యాల ఆర్యవైశ్య సంఘం నాయకులు గౌరవ అధ్యక్షులు వార్డు కౌన్సిలరు కండె శ్యామ్‌సుందర్‌లాల్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి నాగమహేష్, నంద్యాల జిల్లా వాసవి సేవా దల్ అధ్యక్షులు బింగుమల్ల శ్యామ్‌సుందర్ గుప్తా, నందికొట్కూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరబొమ్మ నాగసత్యనారాయణలు ముఖ్య అతిధులుగా హాజరైయ్యారు. నంద్యాల గౌరవ అధ్యక్షులు ప్రముఖ సీనియర్ పాత్రికేయులు, కౌన్సిలర్ ఆర్యవైశ్య నాయకులు కండె శ్యామ్‌సుందర్‌లాలు, ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం నూతన బాడిని ఎన్నిక చేయించారు. గౌరవ అధ్యక్షులుగా సీనియర్ నాయకులు ఇస్కాల రమేష్, అత్తులూరి రంగనాయకుల గుప్తా, ప్రధాన కార్యదర్శులు ముఖ్య సలహాదారులతో పాటు వర్కింగ్ ప్రసిడెంట్ ఉపాధ్యాక్షులు కమిటిలను ఎన్నిక చేసుకున్నారు. పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు కొప వ్వరపు రవిప్రసాద్, శేగు కిరణ్‌కుమార్, జక్క మురళి, నాగరాజు, శేషపాణి, సుమన్, పలువురు ప్రముఖులు, తదితరులు పాల్గోన్నారు.

## సిపిఐ శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేద్దాం



**కోడుమూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఐ శత జయంతి ఉత్సవాల విజయవంతంకు ఆ పార్టీ దాని అనుబంద సంస్థల ప్రతి నిధులంతా నడుంకట్టారు. ఇందులో భాగంగా ఆదివారం తలపెట్టిన బహిరంగ సమావేశం, పట్టణంలో తలపెట్టిన ర్యాలీ కార్యక్రమాలపై శనివారం రాత్రి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డితో కమిటి సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలైన సందర్భంగా కోడుమూరులో సిపిఐ పార్టీ ఆద్వర్యంలో శత జయంతి ఉత్సవాల పండుగను చేస్తున్నడం అభినందనీయమన్నారు. దేశ స్వాతంత్ర పోరాట సమయంలో సిపిఐ అనుసరించిన త్యాగాలను ఎన్నటికీ మరువలేమన్నారు. నేటి జీవితంలో కూడా నిరంతరం ప్రజా సమస్యలపై గళం విప్పి వాటి పరిష్కారం కోసం పాలక ప్రభుత్వాలను ఎండగట్టే విధానాలను తీసుకురావడం హర్షించతగ్గ విషయమన్నారు. అదే విధంగా మండల సిపిఐ నాయకులు రాజు, క్రిష్ణ, రాముడులు శత జయంతి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు సిపిఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి సిపిఐ మహిళా కార్మికులకు ఎర్ర చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపి మహిళా సమాఖ్య నాయకురాళ్లు శ్రావణిరెడ్డి, స్థానిక మహిళా నాయకులు లలితమ్మ, ఆటో వర్కర్లు. హమాలి సంఘం నాయకులు మధు, బజారి, సుంకన్న, క్రిష్ణ, ఏడు కొండలు, దూళ్ల భాస్కర్, నాగరాజు, గుర్రు, అంజి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## శస్త్ర చికిత్స చేసి ఆవు కడుపులో నుంచి 70కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించిన పశువైద్య బృందం

**బనగానపల్లెరూరల్, డిసెంబర్28, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని యాగంటి క్షేత్ర సమీపంలో ఉన్న బుర్రా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బసవన్న గోశాలలో పశువైద్యులు ఒక ఆవు కడుపులో నుంచి సుమారు 70కేజిల ప్లాస్టిక్ వ్యర్థాలను శస్త్రచికిత్స చేసి విజయవంతంగా తొలగించారు. ఈ సందర్భంగా బనగానపల్లె పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మారుతి సకారం మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల ద్వారా నోరులేని మూగ జీవాలకు చాలా ప్రమాదమని తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి ఒక ధృఢసంకల్పంతో బనగానపల్లెను ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని పూనుకున్న విషయం హర్షించదగ్గ విషయమని దీని ద్వారా మనషులతోపాటు నోరులేని మూగజీవాలకు చాలా మేలు చేసినవారమవుతామని తెలిపారు. బనగానపల్లె పట్టణంలో రోడ్ల మీద సంచరిస్తున్న ఆవులను గోశాలకు తరలించడం జరిగిందని వీటిలో కొన్ని అనారోగ్యం బారినపడడంతో పశువైద్యులు పరిక్షించి నాలుగు గంటలపాటు శ్రమించి కడుపులోని ప్లాస్టిక్ వ్యర్థాలను శస్త్ర చికిత్స చేసి విజయవంతంగా తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. శస్త్రచికిత్స చేసిన బృందంలో పశువైద్యులు రామ్‌కుమార్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, పశువైద్య సిబ్బంది ముక్తియార్, కమల్‌హసన్, కేదార్‌నాథ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతో గ్రామాల అభివృద్ధి సాధ్యం



**గోనెగండ్ల డిసెంబరు 28 ప్రభాతవార్త :** టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని మండల టీడీపీ కన్వీనర్ నజీర్‌సాహెబ్, చిన్నమరివీడు టీడీపీ నాయకులు అన్నారు. చిన్నమరివీడు గ్రామంలో శనివారం ఉపాధి హామీ నిధులు రూ.30లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామంలో సీసీ రోడ్డు సమస్య లేకుండా చేస్తామని ప్రతి వీదిలోని సమస్యలను పరిష్కరిస్తామని టీడీపీ నాయకులు ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం ఆరు నెలలలో గ్రామంలో సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతాళ బడేసా, శ్రీనివాసులు, షేక్షావలి, టి.రమేష్‌నాయుడు, ఉస్సేన్, తిమ్మారెడ్డి, రాజేష్, పెద్దయ్య, డాక్టర్, మిన్నల్లా, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీపీఎం మహాసభలను జయప్రదం చేయండి

**గోనెగండ్ల డిసెంబరు 28 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణం నందు జరుగుతున్న 23వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా పార్టీ నాయకులు అబ్దుల్లా, నరసింహుడు, ప్రజానాట్యమండలి నాయకులు సుంకన్న, బతకన్న, బాలు, లక్ష్మన్న, పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని గోనెగండ్ల, అగ్రహారం, బైలుప్పల, గంజహళ్లి, చిన్నమరివీడు, పెద్దమరివీడు, అలువాల, హెచ్ కైరవాడి గ్రామాలలో ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో జీపు జాత నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ జిల్లా పశ్చిమ ప్రాంతంలో సాగు, తాగునీటి అవసరాలను తీర్చేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్య, ఉపాధి రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఆదివారం, సోమవారంలలో ఎమ్మిగనూరు నందు భారీర్యాలీ సభలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తమ సొంత నిధులతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లెరూరల్, డిసెంబర్28, ప్రభాతవార్త:**



బనగానపల్లె పట్టణంలోని స్థానిక అవుకుమెట్ట వద్ద బీసీజేఆర్ ట్రస్ట్ ద్వారా తమ సొంత నిధులతో ఏర్పాటుచేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ముందుగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అక్కడికి చేరుకోగానే స్థానిక తేదేపా నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్వయంగా వాటర్ ప్లాంట్‌లో పూజా కార్యక్రమాలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ అవుకుమెట్ట ప్రాంతంలో ఉన్న ప్రజల తాగునీటి సౌకర్యార్థం ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, ఎంపిడివో బి.వి.రమణ, ఈవోఆర్డీ సతీష్ కుమార్‌రెడ్డి, రాయలసీమ సలాం, టిప్‌టాప్ కలాం, వెల్‌కమ్ అల్తాఫ్, ఖాసీం బాబు, కార్పెంటర్ షబ్బీర్, ఎస్టీసెల్ కృష్ణనాయక్, జయరామిరెడ్డి, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డితోపాటు స్థానిక తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదాసి-మాదారి కురువలను ఎస్‌సి కులగణనలో నుండి తొలగించాలి



**హొళగుంద, డిసెంబరు 28, ప్రభాతవార్త :** మాదాసి-మాదారి కురువలను ఎస్‌సి కులగణనలో నుండి తొలగించాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి వన్నూరప్ప, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పక్కీరప్ప మాదిగలు అన్నారు. శనివారం మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో సచివాలయ సిబ్బందికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో లేని మాదాసి-మాదారి కురువలకు ఎస్‌సి సర్టిఫికేట్లు జారీ చేయకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమేష్ మాదిగ, ముసలయ్య, కాదిరప్ప, దేవారింటి చిన్న ఉలిగప్ప, హరిజన హనుమంతు, పరుశురాముడు, గోసంగి పెద్ద ఈరన్న, లింగంపల్లి శేషగిరి పాల్గొన్నారు.

## ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

- జిల్లా రెండవ అదనపు జడ్జి పి.జె.సుధ



**ఆదోనిలీగల్, డిశంబర్28, ప్రభాతవార్త;** ఆదోని సబ్‌జైలును జిల్లా రెండవ అదనపు జడ్జి పి.జె.సుధ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. సబ్‌జైలు సూపరింటెండెంట్ నజీర్‌అహ్మద్ ఆధ్వర్యంలో సబ్‌జైలులో ఖైదీల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు ఎలాంటి లోటు రాకూడదని, వారికి అన్నివిధాలా సౌకర్యాలు ప్రభుత్వం తరపున ఏర్పాటు చేయాలని జైలు అధికారికి సూచించారు. సత్ప్రవర్తన కలిగి, మంచి మనస్సుతో జీవించాలని ఖైదీలకు సూచించారు. క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకుని మంచి మనస్సును కలిగి జీవించాలన్నారు. ప్రభుత్వం ఖైదీల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఖైదీలకు ఏ లోటు లేకుండా ఎప్పటికప్పుడు అన్ని సౌకర్యాలు చూడాలన్న విషయాన్ని జైలు అధికారికి సూచించారు. క్రమశిక్షణ కలిగి ఆధ్యాత్మికతో ఖైదీలు మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది ఉన్నారు.

## మీ జీవితం మీ చేతుల్లోనే..

- కష్టపడాలి... బంగారు భవిష్యత్‌ను మనమే నిర్ణయించుకోవాలి
- కర్నూలు కతోలిక పీఠాధిపతి డాక్టర్ గోరంట్ల జా వ్వన్నేష్
- ఘనంగా ముగిసిన డీనరీ స్థాయి యువతా సదస్సు




**ఆదోనిలీగల్, డిశంబర్28, ప్రభాతవార్త;**

జీవితం ప్రతి మనిషికి దేవుడిచ్చిన గొప్ప వరమని, మీ జీవితం మీ చేతుల్లోనే ఉందని, కష్టపడి మీరే ఒక బంగారు భవిష్యత్‌ను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని కర్నూలు కతోలిక పీఠాధిపతి శ్రీ ఘన డా. డాక్టర్ గోరంట్ల జా వ్వన్నేష్ అన్నారు. ఆదోని డీనరీ స్థాయి యువతా సదస్సును పట్టణంలోని మండిగిరి చర్చిలో విచారణ గురువు కోలా విజయరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశరు. ముఖ్య అతిథిగా హాజరైన బిషప్ జ్వాన్నేష్ మాట్లాడుతూ నేటి యువత చెడుమార్గంలో నడవకుండా మంచిమార్గాన్ని ఎన్నుకోవాలన్నారు. మీరు చదివిన చదువులకు తగినట్లుగా న్యాయం జరగాలంటే వివిధ ఉపాధి రంగాల్లో రాణించాలన్నారు. మీకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను పోషించడమేగాకుండా గౌరవ మర్యాదలను కాపాడాలన్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం సరికాదన్నారు. దీపం ఉండగానే ఇల్లును చక్కబెట్టుకోవాలన్నారు. లక్ష్యాన్ని చేరుకోవడం కోసం ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉండాలన్నారు. ఆదోని డివిజన్ స్థాయిలోని వేలాది మంది యువతీ, యువకులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గురువులు జాన్‌డేవిడ్, కర్నూలు కతోలిక యూత్ డైరెక్టర్ ఫాదర్ రాజేంద్రకుమార్, గురువులు చిన్నప్ప, సంజీవ్‌కుమార్, సురేష్, కన్యస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# కురువ కులస్తులకు మాదాసి-మాదారి కురువ కుల ఎస్సి సర్టిఫికేట్లు మంజూరు చేయరాదు..!

:- దళిత సంఘాల నాయకులు చిప్పగిరి లక్ష్మినారాయణ,మహానంది



**ఆలూరు,డిసెంబరు 28,ప్రభాతవార్త:** మన రాష్ట్రంలో బిసిలైన కురువ కులస్తులకు మాదాసి-మాదారి కురువ కుల ఎస్సి సర్టిఫికేట్లు మంజూరు చేయరాదని దళిత సంఘాల నాయకులు చిప్పగిరి లక్ష్మినారాయణ,గుడిసె మహానందిలు అన్నారు. శనివారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్నటువంటి కుల గణన మరియు కులాల గుర్తింపులో భాగంగా మన ప్రాంతంలో బిసిలుగా ఉంటూ సమాజంలో కురుబల బోనీగా అగ్రతాంబూలం పొందుతున్న కురువ కులస్తులను ఎస్సిలుగా గత ప్రభుత్వంలో పనిచేసిన వాలంటీర్లు నమోదు చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే సమాజంలో బ్రాహ్మణులతో సమానంగా గృహాలు,వ్యాపారాలు,ఇతర ప్రారంభోత్సవాల్లో కురువ కులస్తులను సమాజంలోని ఇతర కులస్తులు ప్రారంభోత్సవాలకు పిలిచి పూజాధికాలు చేయడంతో పాటు వారికి అగ్రస్థానాన్ని ఇస్తున్నారన్నారు. మాల,మాదిగలను అంటరాని కులాలుగా చూస్తూ ఎక్కడ ప్రారంభోత్సవాలకు కానీ ఇతర ఉత్సవాలకు కానీ దరిదాపుల్లోకి రానివ్వడం లేదని మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో అగ్రతాంబూలం అందుకున్న కురువలు సమాజంలో అంటరానివారుగా,ఎస్సిలుగా ఏ విధంగా తెలియడం లేదు వారు పేర్కొంటున్నట్లుగా మాదాసి-మాదారి కురువలు గొర్రెలు జీవాలు కాయడమే వృత్తిగా సంచర జీవనం కలిగి సమాజానికి దూరంగా అడవులలో ఊరి బయట పొలాలలో దేరాలు వేసుకుని కనీసం అవసరాలైనా విద్య,వైద్యానికి దూరంగా జీవనం గడుపుతున్నారని వీరిని మాత్రమే ప్రభుత్వం మాదాసి-మాదారి కురువలుగా పేర్కొందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో తమ రాజకీయ ప్రాబల్యంతో మాదాసి-మాదారి కురువలు ఎస్సి కుల ధృవీకరణ మంజూరు అధికారాన్ని ఆర్డీఓ స్థాయి నుంచి తహశీల్దార్ స్థాయికి తగ్గిస్తూ జీవోను విడుదల చేయించారని అయితే తమకు ఎస్సి కులధృవీకరణ పత్రం మంజూరు చేయాలని ప్రభుత్వం జీఓ విడుదల చేసిందంటూ ప్రచారం చేసుకుంటూ గ్రామాల్లో ఉన్న కురువలకు ఎస్సి కులధృవీకరణ పత్రాల కోసం అధికారులపై ఒత్తిడి తెచ్చి సచివాలయాల ఆధ్వర్యంలో జరిగిన కుల గణనలో అప్పటి వాలంటీర్ల ద్వారా కురువలను ఎస్సిలుగా నమోదుగా చేయించుకున్నారన్నారు. ప్రస్తుతం గ్రామాల వారిగా ప్రకటించిన షెడ్యూల్ కులాల సర్వే డేటాలో బిసిలు అయిన కురువ కులస్తులను ఎస్సిలుగా ప్రకటించి మండల పరిధిలోని గ్రామాలలో షెడ్యూల్ కులాల సర్వే డేటాను ప్రకటించారన్నారు. కురువలు ప్రస్తుతం రాజకీయంగా,ఆర్థికంగా బలవంతులైన కురుబ కులస్తులు ఎస్సిలుగా కుల ధృవీకరణ పత్రాలు పొందితే తాతల కాలం నుంచి గుంతలు తీస్తున్న మాలలు,చెప్పులు కుట్టుకుంటూ తోలు శుద్ధి చేసే పనిలో జీవిస్తూ అంటరాని వారిగా గ్రామాల బయట ఉన్న తాము ఎంతో నష్టపోతామన్నారు. కాబట్టి గ్రామ సచివాలయాల్లో జరిగిన కురువ కులస్తుల అక్రమ ఎస్సి నమోదును వెంటనే రద్దు పరచి వారిని ప్రభుత్వం నిర్దేశించినట్లుగా బిసి కులాలలో చూపించాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. అధికారులు ఈ అన్యాయంపై స్పందించకపోతే పెద్దఎత్తున ఎస్సి కులా ఆగ్రహం చవిచూడాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు గూళ్యం ఎల్లప్ప,అత్తిబెళగల్ లక్ష్మినారాయణ, భరత్,పెద్దసంఖ్యలో దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ చదివే విద్యార్థులకు స్టైఫండ్ ఇవ్వాలి



**ఆదోని,డిసెంబరు 28,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నర్సింగ్ చదువుతున్న విద్యార్థులకు తక్షణమే స్టైఫండ్ ఇవ్వాలని పిడిఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్,డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్‌లు అన్నారు. శనివారం పట్టణంలోని పద్మావతి కళాశాల నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింగ్ చదివే ప్రతి విద్యార్థికి స్టైఫండ్ ఇంతవరకు అందలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే స్టైఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే అప్రెంటిషిప్ పేరుతో ఫ్రీగా పనిచేయించుకుంటూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఇది సరైన పద్ధతి కాదన్నారు. కావున మెడికల్ చదువుతున్న విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైఎస్ వీరేష్,పిడిఎస్ఓ తరుణ్,లిఖీత,మమత,ఈరమ్మ,మేఘున,డిఎస్ఎఫ్ నాయకులు అమృత,అశ్విని,అఖీల తదితరులు పాల్గొన్నారు.

# రూ.65లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు భూమిపూజ



**పెద్దకడుబూరు,డిసెంబరు 28,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పెద్దకడుబూరులో జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల నందు ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ నిధుల కింద రూ.65లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టే అభివృద్ధి పనులకు టిడిపి రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానంతో పాటు నాణ్యమైన విద్యను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యార్థులను ఉత్తమ బావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాలలో రోటరీ బిల్డింగ్,లైబ్రరీ బిల్డింగ్,ఆటస్థల సామాగ్రి బిల్డింగ్స్,ఆట స్థలం అభివృద్ధి తదితర అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సిబ్బంది,విద్యాకమిటీ చైర్మన్ గుమ్మల స్వామిరాజు,స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



**దేవనకొండ,డిసెంబరు 28,ప్రభాతవార్త:** ఏఐవైఎఫ్ 16వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి సి రమేష్,మండల అధ్యక్ష,కార్యదర్శులు రవికుమార్, రామాంజనేయులు తెలిపారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ జిల్లా మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికై, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టు సాధన కోసం,కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలను ఎయిమ్స్ తరహాలో అభివృద్ధి చేసి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందన్నారు. స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్‌ను పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు ఓర్వకల్లు పారిశ్రామిక హబ్ నందు ప్రారంభకాబోతున్న నూతన పరిశ్రమల్లో స్థానిక యువతకు 80శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించి ఉపాధి చూపించాలన్నారు. వెంటనే డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలి ఈ నెల 30.31వ తేదీల్లో కర్నూలు నగరంలో జరిగే ఏఐవైఎఫ్ 16వ జిల్లా మహాసభలు చర్చావేదిక కానున్నాయన్నారు. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి యువతీ,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల నాయకులు రాహుల్,నరేష్,మహబూబ్ భాషా,భాస్కర్,నరసింహులు,అశోక్,రమేష్,మద్దిలేటి,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం..



**హొళగుంద,డిసెంబరు 28,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ తనయుడు గిరిమల్ల,పూజారి రామలింగ, బిజెపి నాయకులు రామలింగ,జనసేన నాయకులు హరున్‌భాషా, నాగిరెడ్డి, దాసరి రామభీమలింగప్ప, రంగప్ప, జగప్ప ఆచారిలు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ మండలంలోని గజ్జహళ్లి గ్రామంలోని బిసి కాలనీలో వన్నూర్ సాహెబ్ దర్గా నుండి బంద్రహాల్ రస్తా వరకు సిసిరోడ్లు వేయడం జరిగిందన్నారు. గ్రామ సర్పంచ్ నాగమ్మ పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గెలిచిన తర్వాత వన్నూర్ సాహెబ్ దర్గా దగ్గర రోడ్డు వేసి మాట నిలబెట్టుకున్నారన్నారు. గ్రామం,గ్రామప్రజల అభివృద్ధి కోసం ఎల్లప్పుడు సహకరిస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తప్పనిసరిగా ఈకెవైసి చేసుకోవాలి

**మంత్రాలయం,డిసెంబర్ 28,ప్రభాతవార్త:** మంచాల,కల్లుదేవకుంట సహకార సంఘాల్లో సభ్యులుగా ఉన్న రైతులందరూ తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలని మంచాల సిఈఓ ఖాజాహుసేన్, కల్లుదేవకు ంట ఇంఛార్జ్ సిఈఓ వెంకటేష్‌లు శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచాల పిఏసి రామరాజు,కల్లుదేవకుంట పిఏసి రమాదేవి ఆదేశాల మేరకు ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. రైతులు ఈకెవైసి చేసుకోవడం ద్వారా ప్రభుత్వాలు మంజూరుచేసే రాయితీలు పొందవచ్చున్నారు. సహకార సంఘాల అభివృద్ధికి కేంద్రం అండగా ఉంటుందన్నారు. కావున ప్రభుత్వం తరుపున రైతులు సంక్షేమ పథకాలు పొందాలంటే ఈకెవైసి చేసుకోవాలన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వం తరుపున అందించే సహకారాన్ని రైతులు కోల్పోతారన్నారు.

# సైన్స్ కాంపిటేషన్ పోటీలు

**హొళగుంద,డిసెంబరు 28,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హొళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8,9,10వ తరగతి విద్యార్థులకు సైన్స్ కాంపిటేషన్ పోటీలు నిర్వహించినట్లు పాఠశాల హెచ్‌ఎం నజీర్ అహ్మద్ తెలిపారు. 2024-25సంవత్సరానికి గాను సైన్స్ డే స్కూల్ లెవెల్ కాంపిటేషన్ నిర్విహించామన్నారు. శనివారం స్కూల్ లెవెల్ కాంపిటేషన్,30 నుండి 31వ తేదీ వరకు మండల లెవెల్ కాంపిటేషన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలన్నారు. ఈ పోటీల్లో భౌతికశాస్త్రం,కెమిస్ట్రీ,గణితం,సైన్స్,పర్యావరణ శాస్త్రం, ఇంజనీరింగ్, బయో సైన్స్,కంప్యూటర్ సైన్స్‌పై కాంపిటేషన్ పోటీలు ఉంటాయన్నారు. పోటీల్లో గెలిచిన విద్యార్థులు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయిల్లో పోటీల్లో పాల్గొనవచ్చునన్నారు.

# రైతులు సదస్సులను వినియోగించుకోవాలి



**చిలకలడోణ(మంత్రాలయం),డిసెంబర్ 28,ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవిన్యూ సదసు ్సలను రైతులు తప్పకుండా వినియోగించుకోవాలని తహశిల్దార్ సల్కాపురం రవి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో రెవిన్యూ సదస ్స నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు. త్వరలోనే అధికారులు రైతుల పొలాల వద్దకు వెళ్ళి రైతుల సమస్యలను పరిష్కరిస్తామని డిటి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓలు ప్రభాకర్,ఆనందు,నరసప్ప,సర్వేయర్ హరిత అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# అన్నప్రసాద వితరణపై శ్రద్ధ వహించాలి: ఈఓ శ్రీనివాసరావు



**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్28,ప్రభాతవార్త:** శ్రీగిరిక్షేత్రంకు మల్లన్న దర్శనార్థం వచ్చే భక్తులకు అన్నప్రసాద వితరణపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని శ్రీశైలందేవస్థానం ఈఓ యం.శ్రీనివాసరావు సంబంధిత ఆధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ భవనంను శనివారంనాడు అకస్మికంగా తనీఖీ చేసారు. అదే విధంగా అన్నప్రసాద వితరణ భవనంలో భక్తుల కోరకు సిద్ధం చేసిన వంటకాలను స్వయనా పరిశీలించారు. రోజువారి మొనూను ముందస్తుగా రూపొందించుకోని తదనుగుణంగా వంటకాలను తయారు చేస్తుండాలని ఆదేశించారు. భక్తులకు అందించే అన్నప్రసాద వితరణ సజావుగా జరిగేటట్లు పర్యవేక్షింస్తుండాలన్నారు. అన్నదాన మందిరంలో శుచీ శుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ప్రతిరోజు కూడా భక్తులతో మాట్లడుతూ అన్నప్రసాద వితరణపై వారి అభిప్రాయాలను మరియు సూచనలను కూడా తీసుకుంటుండాలని తెలిపారు. ఆయా వంటకాల్లో కూరగాయలను విరివిగా వాడాలన్నారు. భక్తులు అధికసమయం వేచిఉండకుండా ఎప్పటికప్పుడు తగు ఏర్పాట్లు చేసు ్తండాలని అదికారులను సూచించారు. ఈ పరిశీలనలో సంబంధిత విభాగం పర్యవేక్షకులు రవికుమార్ తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థి ఉద్యమ వేగుచుక్క ఎస్‌ఎఫ్ఐ..!

:- ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మైనా



**ఆలూరు,డిసెంబరు 28,ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న విద్యార్థి ఉద్యమ వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ)అని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మైనా అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ వద్ద ఎస్ఎఫ్ఐ జెండాను ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మైనా ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు ఉమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మైనా మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తి,భగత్‌సింగ్ వారసత్వంతో ఎస్ఎఫ్ఐ అధ్యయనం,పోరాటం నినాదంతో 1970లో ఏర్పడిందన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం,సోషలిజం లక్ష్యాలకై అలుపెరుగని పోరాట పయనంలో 54వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. అందరికి నాణ్యమైన విద్య,ఉపాధి అందాలని కోరుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77ఏళ్లు గడుస్తున్నా విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. ప్రస్తుత సమాజంలో ఎన్ని అసమానతలు, అంతరాలు ఉన్నాయో అన్నింటిని నేటి విద్యారంగం కళ్లకు కట్టినట్టు చూపిస్తుందన్నారు. విద్యపై ప్రభుత్వాలు తమ బాధ్యతను మరిచి కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యపై సవతితల్లి ప్రేమను చూపుతున్నారన్నారు. విద్యాదాతల ఆశయాలకు ప్రతిరూపాలైన ఎయిడెడ్ విద్యాసంస్థలను ప్రైవేటు పరానికి ఉసిగొల్పారని వాటి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దశలవారి పోరాటాలను నిర్వహించామన్నారు. వసతి గృహాల విద్యార్థుల సమస్యలపై కృషి చేస్తుందన్నారు. పోరాటాలతో పాటు సేవా కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తుందన్నారు. కరోనా విపత్తు సమయంలో కూడా ముందుండి సేవలందించామన్నారు. అలాగే మోడల్ పరీక్షలు,కోచింగ్ సెంటర్లు,ఉచిత ట్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు సేవలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గోవర్ధన్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గిరిమూర్తి,మండల నాయకులు నీలకంఠ నాయక్,బసవరాజ్,మణి,రవినాయక్,డాకే నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల్లో సమగ్ర సస్యరక్షణ



**హొళగుంద,డిసెంబరు 28,ప్రభాతవార్త :** ఉద్యాన పంటల్లో సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించినట్లు ఆదోని డివిజన్ ఉద్యాన అధికారి బి హరేంద్ర,కృషివిజ్ఞాన కేంద్రం బనవాసి సమన్వయ కర్త,శాస్త్రవేత్త డాక్టర్ రాఘవేంద్రలు తెలిపారు. శనివారం మండలంలోని పెద్దగోనెహాల్ ఆధ్వర్యంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మిరప,ఇతర ఉద్యాన పంటలలో నల్లతామర నివారణకు నీలి పసుపురంగు జిగురు అట్టలు 20 చొప్పున ఎకరాకు 2మి.లీటర్ల నీటిని కలుపుకుని పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే ఎకరాకు 40అట్టలు ఏర్పాటు చేసుకుని వేపనూనె 3వేలటిపిఎంను 2మి.లీటర్లు నీటికి పిచికారి చేసుకోవాలన్నారు. నల్లతామర నివారణకు స్పైనాటోరం 11.7శాతం ఎస్‌సి 0.25మి.లీటర్లు ఫ్లూక్సామెటమైడ్ 10శాతం,80మి.లీటర్ల మందులను లీటరు నీటిలో కలుపుకుని మార్చి మార్చి పిచికారి చేసుకోవాలన్నారు. నల్లి నివారణకు ప్రాపర్గైట్ 57శాతం ఇ.సి, 2మి.లీ లేదా ఫింపైరాక్సిమేట్ 5శాతం ఇ.సి,1.2మి.లీ లేదా హెక్సాతయజాక్స్ 5.45శాతం ఇ.సి,1మి.లీ,ఒక లీటరు నీటికి కలుపుకుని పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# గోసంరక్షణ నిధికి దాత లక్ష విరాళం



**శ్రీశైలంప్రాజేక్టు,డిసెంబర్28,ప్రభాతవార్త:** శ్రీశైలదేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న గోసంరక్షణ పథకానికి విరాళంగా హైదరబాద్ వాస్తవ్యులు కె.శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలసి గో సంరక్షన నిధికి శనివారంనాడు రూ.1,00,116/-లను విరాళంగా పర్యవేక్షకురాలు టి.హిమబిందుకు విరాళమును అందజేసారు. కాగా విరాళం అందజేసిన దాతను దేవస్థానం తరుపున శేషవస్త్రాలతో సత్కరించి విరాళపు రశీదు,దృవపత్రం,లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

# రుద్రవరం ఆదర్శ పాఠశాలలో బేటిబచావో.. బేటిపడావో



**రుద్రవరం, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** మండల కేంద్రం తువ్వపల్లె సమీపంలోని ఆదర్శ పాఠశాల మరియు కళాశాల అవరణలో బేటి బచావో...బేటిపడావో కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర్‌రావు అధ్యక్షతన ముఖ్య అతిథిగా హాజరయిన పశువైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ జండర్ ఈక్వాలిటి మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ బేటిబచావో...బేటిపడావో యొక్క లక్ష్యాలు దేశంలోని పౌరుల ఆలోచన దోరణిని మార్చే సమయంలో బాలబాలికలు అందరు సమానమేనని ఎక్కువ తక్కువ ఏమిలేదని అలాగే విద్యార్థులు కష్టపడి భాగచదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షించుకుందాం వారి ప్రోత్సహించి భాగ చదువు చెప్పించి ఉన్నత విద్యాబుద్ధులు నేర్పించి మంచిపౌరులుగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నాన్ టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా పూజా కార్యక్రమాలు



**రుద్రవరం, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** మండల కేంద్రం రుద్రవరం, అప్పనపల్లె ప్రధాన రహదారిలో వెలసిన శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపిశర్మ ఆధ్వర్యంలో దూప దీప నైవేద్యాలతో పూజా కార్యక్రమాలు కుంకుమార్చన నిర్వహించారు. ఈపూజా కార్య క్రమాలకు కర్నూ ్నలు, నంద్యాల, ప్రకాశం, కడప తదితర జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని ఘనంగా పూజలు నిర్వహించారు. పూజలకు హాజరయిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు.

# దేవాలయాల్లో కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న నాయి బ్రహ్మణులను పర్మినెంట్ చేయాలి



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** దేవాలయాల్లో కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న నాయి బ్రహ్మణులను మరియు కళ్యాణ కట్టలో పనిచేస్తున్న క్షురకకులను పర్మినెంట్ చేయాలని ఏపీ రాష్ట్ర నాయి బ్రహ్మణ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ పేర్కొన్నారు. శనివారం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డిని విజయకుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల్లో పనిచేస్తున్న నాయి బ్రహ్మణ కుటుంబానికి దేవాలయ భూములలో రెండు సెంట్ల స్థలం ఇల్లు వసతి కల్పించాలని, కళ్యాణకటాలలో తలనీలాల వేలంపాటలలో నాయి బ్రహ్మణులకు అవకాశం కలి ్పంచాలని దేవాదాయశాఖ మంత్రికి వినతిపత్రం అందజేశారు. మంత్రి ఆనం నారాయణరెడ్డి మాట్లాడుతూ సమస్యలన్ని పరిష్కారిస్తామని అదేవిధంగా నాయి బ్రహ్మణులకు సంబంధించిన సమస్యలపై సిఎంతో చర్చిస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాయి బ్రహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు ఎం ఆదినారాయణ, కడియాల కొండన్న తదితరులు పాల్గొన్నారు.

# సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి : తహశీల్దార్ శ్రీనివాసులు



**నందికొట్కూరుటౌన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** గ్రామాల్లోని భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం గ్రామాల్లోనే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని ఇంతటి సదావకాశాన్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నందికొట్కూరు తహశీల్దార్ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో జరిగిన పొరబాట్ల వల్లనో, ఏ కారణాల చేతనో భూములకు సంబంధించిన రికార్డుల్లో తప్పొప్పులు ఉంటే రైతులు ఈ రెవెన్యూ సదస్సుల్లో రాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే వాటిని పరిశీలించి శాస్వత పరిష్కారం చూపుతామన్నారు. గతంలో రెవెన్యూ పరమైన సమస్యలు ఏదైనా వస్తే సంబంధిత వ్యక్తులు రెవెన్యూ కార్యాలయానికి చేరుకుని ఫిర్యాదు చేసే పరిస్థితులు ఉండేవన్నారు. వ్యవసాయ పనులు చేసుకునే వారికి పొలం పనులు చేసుకునేందుకే సమయం సరిపోదని, కార్యాలయాల చుట్టూ తిరుగడం వారికి చాలా ఇబ్బందని భావించిన ప్రభుత్వం వారి వద్దకే రెవెన్యూ వ్యవస్థను పంపిందన్నారు. రెవెన్యూకు సంబంధించిన ఏ సమస్య అయినా ఈ సదస్సుల్లోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ఖలీలుల్లాబేగ్, సర్వేయర్ ఇంతియాజ్, విఆర్ఓలు స్వాములు, మనోహర్‌గౌడ్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల్లేకుండా నిర్మించిన అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవడంలో అధికారుల విఫలం



**గూడూరు,డిసెంబర్ 28, ప్రభాతవార్త :** గూడూరు నగర పంచాయతీలో నిర్మించిన అక్రమ కట్టడాల నిర్మాణాలపై నగర పంచాయతీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రెండవ చైర్మన్ లక్ష్మన్న అధికారులపై విరుచుకుపడ్డారు. శనివారం జరిగిన నగర పంచాయతీ ప్రత్యేక సమావేశంకు చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కౌన్సిలర్లు అధికారులు అవలంబిస్తున్న పనితీరుపై మండిపడ్డారు. పంచాయతీ అభివృద్ధికి నిధులన్నప్పటికీ వాటితో అభివృద్ధి పనులను చేపట్టక పోవడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. అధికారుల పనితీరు వల్ల గూడూరు నగర పంచాయతీ అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. అంతే గాక పంచాయతీ పరిధిలో చేపట్టే పనుల గురించి కూడా కౌన్సిలర్లుకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించారు. పట్టణంలో జరిగే ప్రతి పనికి ఇచ్చే ఈ కార్యక్రమంలో నగర పంచా యతీ వైస్‌చైర్మన్ అస్లాం,కౌన్సిలర్లు ఖలీల్,సురేష్, దస్తగిరి,బజారి, ఉరుకుందమ్మ, మల్లేశ్వరీ,జ్యోతి, కోప్షన్ సభ్యులు మదార్ సాహెబ్,రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**ఆదోని,డిసెంబరు 28,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు అన్నారు. టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు శనివారం పాండవగల్,కడితోట గ్రామాల్లో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు తెదేపా సభ్యత్వం చేసుకోవాలన్నారు. తెదేపా సభ్యత్వం తీసుకోవడం వల్ల ప్రమాద భీమా రూ.5లక్షలు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రామస్వామి,రంగస్వామి నాయుడు,బసవరాజు, బాబునాయుడు, శ్రీనివాస్ చౌదరి,రంగన్న,అయ్యన్న, బసవరాజు,అశ్వత్‌రెడ్డి, రాజశేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

**ఆదోని,డిసెంబరు28,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఆర్‌యూఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్,ఆర్పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిదిలు అన్నారు. శనివారం రాయలసీమ యునైటెడ్ స్టూడెంట్ ఫెడరేషన్,రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్ట్ ్స కళాశాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహ,సురేష్,షైక్ష తదితరులున్నారు.

# రెవెన్యూ అధికారుల మార్పుతో మహిళ రైతు ఆందోళన

:- తమకు తెలియకుండానే తమ భూమిని వేరేవారి పేరుపై మార్చారు



**హొళగుంద,డిసెంబరు 28,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక కోటవీధిలో నివసిస్తున్న మారెమ్మ అనే మహిళ సర్వేనంబర్ 365సి1సి,ఖాతానెంబర్ 1556 1ఎకరా52సెంట్ల భూమి తమ అవ్వతాతల కాలం నుండి చేసుకుంటూ వస్తున్నామని అయితే ఈ నెల 24వ తేదీన తమ పేరుపై ఉన్న పొలాన్ని వేరొకరి పేరుపై మార్చారని బాధితురాలు మారెమ్మ,కూతుళ్లు అనిత,ఉమాదేవి,శాంతిలు శనివారం తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ నెల 24న తమ పేరుపై ఉన్న భూమిని వేరేవారిపై ఎలా మారుస్తారని అధికారులను ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు గత వైసిపి ప్రభుత్వంలో ఇలాంటివి చాలా చేశారని ఇది వైసిపి ప్రభుత్వం కాదు..కూటమి ప్రభుత్వం అని..ఇంకా వైసిపి ప్రభుత్వ హయాంలో ఉన్నారనుకుంటున్నారా..అని ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు పంపాపతి,ఎర్రిస్వామి,యువనేత మోయిన్‌లు అన్నారు. తండ్రి లేక ముగ్గురు కూతుళ్లతో కూలీ,నాలి చేసి జీవిస్తున్న మారెమ్మ పొలాన్ని ఎలా మార్పు చేయడానికి మనసు ఎలా వచ్చిందన్నారు. ఇలాంటి సంఘటనలు రెవెనూ ్య కార్యాలయంలో చాలా వున్నాయని కొంతమంది దళారులను కార్యాలయంలో ఉంచుకుని డబ్బులు తీసుకుని ఇలాంటి పనులు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ నెల 24న మార్పు,చేర్పులు జరిగాయని 26వ తేదీన తెలిసిందని ఒకవేళ తెలియకుంటే వారి పరిస్థితి ఏంటని అన్నారు. ఇలాంటి కార్యాకలాపాలు చేపడితే ఏ అధికారిని కూడా సహించేది లేదన్నారు. నెలనెలా లక్షల జీతం తీసుకుంటూ ఇలాంటి పనులు చేయడం సరైంది పద్ధతి కాదని హెచ్చరించారు. తక్షణమే మారెమ్మ పేరు మీద పొలాన్ని మార్చి రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలన్నారు. లేనిపక్షంలో రెవెన్యూ అధికారులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

# హైందవ శంఖారావం సభకు కర్నూలు నుండి ప్రత్యేక రైలు


**కర్నూలు విద్య, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో హిందూ ఆలయాల విముక్తికోసం, స్వయం ప్రతిపత్తి కోసం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో 2025 జనవరి 5న విజయవాడలో అత్యంత వైభవంగా పెద్ద ఎత్తు హిందూ బంధువులందరు లక్షలాదిగా తరలిరావాలని హైందవ శంఖారావం కర్నూలు జిల్లా కన్వీనర్ మాళిగి భానుప్రకాష్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హైందవ శంఖారావం ప్రాంత కమిటీ సభ్యులు కేంద్ర ప్రభుత్వం, రైల్వేమంత్రిత్వశాఖతో సంప్రదించి హైందవశంఖారావం సభకు రాష్ట్ర నలుమూలల నుండి 15 ప్రత్యేక రైళ్లు ఏర్పాటుచేయడం జరిగిందని ఈసందర్భంగా జిల్లా హిందూబంధువులందరి సౌకరా ్యర్థం ప్రత్యేక రైలు కర్నూలు నుండి 4/1/2025న రాత్రి బయలుదేరనుందని 18 బోగీల ఈ రైలులో 72 స్లీపర్ సీట్లు ఉంటాయి. అందువల్ల ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. హిందూబంధువులందరికి వ్యక్తిగత అవసరాలు తీర్చుకోవడానికి, అల్పాహారం ఏర్పాటు చేశారని అందువల్ల ఏ ఇబ్బంది లేకుండా హిందూ బంధువులందరు ఈ అవకాశాన్ని కర్నూలు జిల్లా, నగర హిందూ బంధువులు వినియోగించుకొని జనవరి 5న జరిగే హైందవ శంఖారావం కార్యక్రమానికి పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇందుకొరకు చంద్రశేఖర్ 916300206402, ఈపూరి నాగరాజు 919133544689 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

# రెవిన్యూసదస్సులో 8 వినతులు



**కొత్తపల్లె, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** కొత్తపల్లె మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామంలో శనివారం నిర్వహించిన రెవిన్యూ సదస్సులో రైతుల నుండి 8 వినతులు వచ్చినట్లు తహశీల్దార్ ఉమారాణి తెలిపారు. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని రైతులకు చెందిన భూముల్లో టువంటి సమస్య ఉన్న రెవిన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం చేస్తామన్నారు. అందులో భాగంగా కొక్కెరంచగ్రామంలో ఐదు భూమి కొలతలు, మూడు మ్యూటేషన్ సమస్యలు తీర్చాలని రైతులు వినతులు చేసుకున్నారన్నారు. ఆ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపిన కల్లూరు ఎంపీడివో




**కర్నూలు అర్బన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా గాలివీడు మండల ఎంపీడివోపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తు కల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీడిఓ నాగ శేషాచలరెడ్డి ఆధ్వర్యంలో ఆఫీసు సిబ్బందితో కలిసి నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ఒక ప్రభుత్వ ఉద్యోగిపై ఇలా దాడిచేయడం సమంజసం కాదని ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని దాడిచేసిన వారిని వెంటనే అరెస్తు చేసి కఠినంగా శిక్షించి ప్రభుత్వ ఉద్యోగికి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈనిరసన మండల ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీడిఓ జవహర్ బాబుపై దాడి హేయం



**ఆళ్లగడ్డ, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా గాలివీడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జవహర్‌బాబుపై దాడి హేయమైన చర్యల అని ఆళ్లగడ్డ ఎంపీడిఓ మహబూబ్ ఖాన్ అన్నారు. ఎంపీడిఓ జవహర్‌బాబుపై జరిగిన దాడిని ఖండిస్తు శనివారం ఆళ్లగడ్డ ఎంపీడిఓ కార్యాలయం వద్ద సిబ్బంది నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో ఏవో, సీనియర్ అసిస్టెంట్, ఉపాధిహామి ఏపీఎం, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీడిఓపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**చాగలమర్రి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** అన్నమయ్యజిల్లాలోని గాలివీడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడిఓపై దాడిచేసిన వారిని కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎంపీడిఓ కార్యాలయం వద్ద ఎంపీడిఓ రాజేంద్రపసాద్ ఆధ్వర్యంలో కార్యదర్శులు, ఎంపీడివో కార్యాలయ సిబ్బంది నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులపై దాడులుచేసిన వారిని వెంటనే శిక్షించాలన్నారు. అధికారులపై దాడులచేయడం తగదని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నువ్వు పెంచిన విద్యుత్ ఛార్జీలపై నువ్వే ధర్నాలకు పిలుపివ్వడమేంటి జగన్..?

: వైసీపీ ధర్నాలకు ప్రజల్లోనే కాదు...సొంత పార్టీలోనూ స్పందన లేదు
: ఉనికి కోసమే ఆందోళన పేరుతో వైసీపీ డ్రామాలాడుతోంది
: ఛార్జీల పెంపు పాపం జగన్‌దే...ఈ విషయం చిన్నపిల్లాన్ని అడిగినా చెప్తారు
: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, డిశంబరు 28, ప్రబాతవార్తప్రతినిధి :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంత వరకూ విద్యుత్ చార్జీలను పెంచనేలేదని, జగన్‌మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చేసిన పాపాల కారణంగా విద్యుత్ చార్జీలు పెరిగాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ 22.5 మిలియన్ యూనిట్ల కొరత ఉన్న రాష్ట్రాన్ని 2019 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్ది .. వైసీపీ ప్రభుత్వానికి నాటి టీడీపీ ప్రభుత్వం అప్పగించిందన్నారు. 2014 నుంచి 2019 వరకు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ఒక్క రూపాయి కరెంట్ చార్జీలు పెంచలేదని గుర్తు చేశారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. కానీ 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న ప్రజలపై రూ.35 వేల కోట్ల విద్యుత్ భారాన్ని మోపడమే కాకుండా రూ.1.20 లక్షల కోట్ల నష్టాన్ని విద్యుత్ శాఖలో తెచ్చిపెట్టారన్నారు. గుట్టుచప్పుడు కాకుండా డిస్కంల ద్వారా ప్రజలపై భారం వేయండని ఈఆర్సీ కి ప్రతిపాదనలు పంపారన్నారు. సాధారణంగా ఈఆర్సీ కి పంపిన 90 రోజుల్లోపు ట్రూప్ అప్ చార్జీలు ఆమోదం పొందాలని.. కానీ 2024 మే వరకు కూడా ట్రూప్ అప్ చార్జీలను వాయిదా వేస్తూ వచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈఆర్సీ నుంచి ఆమోదం పొందిన ట్రూప్ అప్ చార్జీలు నేడు ప్రజలపై భారంగా పడుతున్నాయని వివరించారు. ప్రతీ ఏటా విద్యుత్ వినియోగం సగటున 6 శాతం పెరుగుతుందని, పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్లు ఉత్పత్తిని కూడా పెంచాల్సి ఉంటుందని వివరించారు. కేవలం సీఎం చంద్రబాబుకు పేరు వస్తుందన్న అక్కసుతోనే జగన్ రెడ్డి నాడు పీపీఏలను రద్దు చేశారన్నారు. పీపీఏలను రద్దు చేయడం కారణంగా విదేశీ బ్యాంకర్లు, పెట్టుబడిదారులు కేంద్రానికి ఫిర్యాదు చేశారని, ఈ కారణంగా విద్యుత్ వినియోగించుకోకపోయినా డబ్బు చెల్లించాల్సి వచ్చిందన్నారు. మరోవైపు జగన్ తన కమీషన్ల కక్కుర్తి కోసం ఎక్కువ రేటు కు విద్యుత్ కొనుగోలు చేశారని విమర్శించారు. విద్యుత్ చార్జీలపై జగన్ మోహన్ రెడ్డి ధర్నాలకు పిలుపునివ్వడం మరో తుగ్లక్ చర్య అని మండిపడ్డారు. ప్రజల్లో ఉనికి కోల్పోయిన వైసీపీ ధర్నాలు చేస్తోందని, వైసీపీ డ్రామాలను ప్రజలు నమ్మరన్నారు. ధర్నాల్లో పాల్గొనాలని జగన్ ఇచ్చిన పిలుపునకు ప్రజల్లోనే కాకుండా, సొంత పార్టీలో కూడా స్పందన లేదన్నారు.

# భక్తుల ఏర్పాట్లపై.. క్షేత్రస్థాయిలో పరిశీలన



**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్28, ప్రభాతవార్త**
శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో ఫిబ్రవరి19 నుండి మార్చి 01 వరకు జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యాల ఏర్పాట్లపై శనివారంనాడు దేవస్థానం ఈఓ యం.శ్రీనివాసరావు సిబ్బందితో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గంగధర మండపం నుంచి దక్షణ మరియు ఉత్తరంవైపు గత రహదారులు, టూరిస్ట్ బస్టాండు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీప ప్రదేశాలు, ఏనుగుల చెరువు కట్ట మొదలైన ప్రాంతాల్లో ఈఓ అధికారులతో కలసి ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లడుతూ క్షేత్రంలో ప్రదాన రహదారికి ఇరువైపుల భక్తులు సేద తీరేందుకు తాత్కలిక షెడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పార్కింగ్ ప్రదేశాలు అణువుగా ఏర్పాటు చేయలన్నారు. పార్కింగ్ ప్రదేశాలలో అక్కడక్కడ గల బండరాళ్ల మొదలైన వాటిని వెంటనే తొలగించి తగిన విధంగా చదును చేయాలని ఇంజనీరింగ్ ఆధికారులను ఆదేశించారు. పార్కింగ్ ప్రదేశాలు, వాటి పరిసరాలన్ని కూడా శుభ్రంగా ఉండేందుకుగాను అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలని పారిశుద్య విభాగాన్ని ఆదేశించారు. అన్ని పార్కింగ్ ప్రదేశాలలో కూడా మంచీనీటి సదుపాయం మరియు తాత్కలిక విధ్యుద్దీకరణ పనులు చేపట్టాలని నీటి సరఫరా, ఎలక్ట్రికల్ విబాగాన్ని ఆదేశించారు. ఈ పరిశీలనలో ఈఈలు ఎం.నరసింహారెడ్డి, పి.యం.మురళీకృష్ణ, ఏఈఓ బి.మల్లికార్జున రెడ్డి, డిఈఈలు పి.చంద్రశేఖరశాస్త్రి, పి.వి.సుబ్బారెడ్డి, సహాయ ఇంజనీర్లు తదితరులు పాల్గోన్నారు.

## సర్వజన ప్రభుత్వ వైద్యశాల నూతన పదవి బాధ్యతలు చేపట్టిన డిప్యూటి కలెక్టరు



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** కర్నూల ప్రభుత్వ సర్వజన వైద్యశాల నూతన పదవి బాధ్యతలు చేపట్టిన డిప్యూటి కలెక్టర్ మరియు హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్‌గా పి సింధు సుబ్రమణ్యంలు బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆసుపత్రి ఇంచార్జీ సూపరింటెండెంట్ డా.సీతారామయ్యకు మర్యాదపూర్వకంగా కలిశారు.

## జగన్ అవినీతి వల్లే విద్యుత్ భారాలు

– టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు



**ఆదోని, డిసెంబరు 28, ప్రభాతవార్త**
విద్యుత్ భారాలు జగన్ అవినీతి వల్లేనని టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ చార్జీలు నువ్వే పెంచి నువ్వే ధర్నాలు చేయడం ప్రజలను మోసం చేయడం కాదా అన్నారు. జగన్‌రెడ్డి పాలనలో ఐదేళ్లలో 10సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై 32వేల కోట్లు భారం మోపారన్నారు. జగన్‌రెడ్డి పాలనలో మైలవరం సోలార్ ప్లాంట్‌పై దాడి చేసి ధ్వంసం చేశారని పిపిఏలను రద్దు చేయడం వలన 7వేల మెగావాట్ల తక్కువ రేటుకు వాచీ విద్యుత్ ఉత్పత్తి కోల్పోవడం జరిగిందన్నారు. నేడు రాష్ట్రంలో 20వేల మెగా వాట్ల విద్యుత్ సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్‌ను చంద్రబాబు పాలనలో నిర్మించినవేనని అన్నారు.


## రోడ్డు ప్రమాదంలో పెయింటర్ మృతి

– ద్విచక్రవాహన టైర్ పగిలి ప్రమాదం



**గోనెగండ్ల డిసెంబరు 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని హెచ్ కైరవాడి, పెద్దనేలటూరు గ్రామాల మధ్య ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర పెద్దనేలటూరు గ్రామానికి చెందిన పెయింటర్ కీళ గోరంట్ల(25)అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పెద్దనేలటూరు గ్రామానికి చెందిన గోరంట ్లకు భార్య శృతి, రెండళ్ల కుమారుడు ఉన్నారు. పెయి ంటింగ్ పని చేస్తు జీవన ం సాగించేవాడు. అయితే గోరంట్ల గత కొన్ని నెలలుగా గోనెగండ్లలోని మద్దిలేటి అనే పెయింట్ వ్యాపారి దుకాణంలో పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. రోజు మాదిరే గోనెగండ్లకు వచ్చాడు. పరిచయస్తుల వివాహం జరుగుతుండటంతో వివాహానాని హాజరై సాయంత్రం తిరిగి తన స్వంతగ్రామానికి తన ద్విచక్రవాహనంలో బయలు దేరాడు. హెచ్ కైరవాడి నుంచి పెద్దనేలటూరు కు వెళ్లే దారిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర తోట సమీపంలో తాను వెలుతున్న ద్విచక్రవాహనం ముందు టైర్ పగిలి పోయింది. దీంతో వాహనం పై ప్రయాణిస్తున్న గోరంట్ల తనకు తాను ఎగిరి రోడ్డుపై పడటంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. రక్తస్రావం జరిగింది. రక్తం ఎక్కువగా పోవడంతో గోరంట్ల అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే అక్కడ పరిసరాలలో ఉన్న వారు చికిత్స నిమిత్తం కోడుమూరుకు తీసుకు వెలుతుండగా మృతి చెందినట్లు తెలుసుకొని స్వంత గ్రామానికి వెనుతిరిగారు. భార్య శృతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు.

## విద్యుత్ చార్జీల పెంపుపై వైసిపి ధర్నా చేయడం సిగ్గుచేటు..!



– ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్

**ఆలూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త**
విద్యుత్ చార్జీల పెంపుపై వైసిపి ధర్నా చేయడం సిగ్గుచేటని ఆలూరు తెదేపా ఇంచార్ జ్ వీరభద్రగౌడ్ అన్నారు. శనివారం ఆలూరులోని టిడిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వీరభద్రగౌడ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలోనే జగన్‌మోహన్‌రెడ్డి 2022-23లోనే నాలుగుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారన్నారు. ఇప్పుడు ప్రజా సమస్యలపై పోరాడటానికి ఎటువంటి తావు లేకుండ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. రానున్న రోజుల్లో విండ్ ఎనర్జీ మరియు సోలార్ పవర్ ద్వారా విద్యుత్ ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం ప్రజలకి తక్కువ ధరలతో విద్యుత్ సరఫరా చేస్తుందని వీరభద్రగౌడ్ తెలిపారు. మొన్న విద్యుత్ చార్జీలపై వైసిపి ధర్నా చేయడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల కన్వీనర్ అశోక్ యాదవ్, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, బివిజీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులపై గరం.. గరం..

: దనవంతులు ఉన్న చోట 30అడుగుల రోడ్డు,
: నిరుపేదల కాలనీల్లో 30ని 50కి పెంపు



**నంద్యాల, డిశంబరు 28, ప్రబాతవార్తప్రతినిది**
నంద్యాల మున్సుపల్ రోడ్డు విస్తరణ పనుల అమోదముపై సమావేశము వాడి వేడిగా గరంగరంగా సాగింది. శనివారము మున్సుపల్ భవనములో చైర్మన్ షేక్ మాబున్నీసా అద్యక్షతన మున్సుపల్ వార్శిక సమావేశము ఉదయం 11గంటకు నిర్వహించారు. ఇందులో అజెండా ను చదువుతున్న సమయంలో విసికాలనీ,దేవనగరు, శ్యామ్ నగరు, మూలసాగ్రరం సాయిబాబా నగరు,నౌమాన్ నగరు రైల్వేస్టేషన్ ఎల్ఐసి కార్యాలయంవరకు ప్రస్తుతము ఉన్న 40అడుగుల రోడ్డురను మాస్టర్ ప్లాన్‌లో 5అడుగులరోడ్డునుమాస్టర్ ప్లాన్ ప్రకారము50అడుగుల రోడ్డుకు కౌన్సిల్ అమోదము తెలుపడముతో తెలుగు దేశం సభ్యుల అభ్యంతరము నడుమ సభ వాడి వేగడిగా గర గరంగా నడిచింది. ప్రస్తుతము ఉన్న ఇళ్లు 10 అడుగుల మేరకు పోనున్నాయని తెలుగు దేశం సభ్యులు మాబువలి అభ్యంతరము తెలిపారు. పేదల ఇళ్లపై జాలి చూపని కౌన్సిల్ సభ్యులు రోడ్డున పడనున్న పేదవారి బతుకులు ఉన్న వారి కోసం 60అడుగులను 30అడుగులకు కుదించి వేసి దనవంతులకు మేలు చేసి కొన్నొ వ్ద్ల పేదల జీవితాలను నేడు కౌన్సిల్ రోడ్డుకు ఈడ్చడం సమంజసము కాదన్నారు. దీనితో నంద్యాల మున్సుపాల్టి చరిత్ర సృష్టించిందని అన్నారు. తెలుగు దేశం ప్రభుత్వంలో సైతము వైసిపి అదికారుల హవా సాగుతుందనిఒంటరి పోరాటము చేశారు. మాబువలి అయన అరచి గీపెట్టిన పట్టించుకోకుండా అమోద ముద్ర వేశారు. 10 అడుగులు ఇల్లు కోల్పోతే అక్కడి ప్రాంతాల్లో ప్రజలు రోడ్డున పడతారని అవేదన వ్యక్తం చేశారు. పేదల ప్రజలపై జాలి కనికరము లేకుండా అమోదము చేసి చరిత్ర సృష్టించారన్నారు. తెలుగు దేశం హయాంలో వైసిపి కౌన్సిలర్లు అదికారులు అనుకుని విజయం సాదించారని అవేదన వ్యక్తం చేశారు. అనంతరము పోటో కాల్ రగడ జరిగింది. మా వార్డులో మాకు తెలియకుండా ప్రారంబోత్సవాలు శంకుస్థాపనలు చేస్తున్నారని కమీషనరుపై కౌన్సులర్లు విచుకుపడ్డారు. దీనితో నేను మీ కింద పని చేసే గుమపస్తాను కాదు మీకు చెప్పడానాకి అంటు కమీషన్ అవేషముగా అన్నారు దీనితో సభులు ముక్కుమ్మడిగా పట్టు పట్టారు కమీషనరు రాజీనామా చేయాలని పట్టు పట్టారు. దీనితో కమీషనరు చివరు సభ్యులకు క్షమాపన చెప్పారు.

## వైసీపీ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన.. మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, డిసెంబర్28, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని చెరువుపల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు గొల్ల గుర్రప్ప భార్య గొల్ల లక్ష్మీదేవి (50) ఈనెల 2వ తేదిన అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శనివారం చెరువుపల్లె గ్రామానికి చేరుకుని లక్ష్మీదేవి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. కాటసాని వెంట సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, అల్లె సురేష్‌రెడ్డి, చిన్న పుల్లయ్య, గడ్డల బాషా, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## జాతీయ రహదారి విస్తరణకు సహకరించాలి

**కర్నూలు మున్సిపల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** దామోదరం సంజీవయ్య (చెక్‌పోస్టు) నుండి నందికొట్కూరు రోడ్డువైపు శ్రీ సాయి గార్డెన్స్ వరకు జాతీయ రహదారి విస్తరణకు ప్రజలు సహకరించాలని జాయింట్ కలెక్టర్ బి నవ్య, నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు కోరారు. శనివారం చెక్‌పోస్టు సమీపంలోని సంతోష్ ఫంక్షన్ నందు రహదారి విస్తరణలో భూమి కోల్పోనున్న బాధితులతో ప్రతే ్యకసమావేశం నిర్వహించారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం 120 అడుగుల రహదారి నిర్మించాలని ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. ఏమైన అభ్యంతరాలు, మార్పు చేర్పులు, అభిప్రాయాలు ఉంటే తెలపాలని అధికారులు బాధితులను కోరారు. ఈకార్యక్రమంలో జాతీయ రహదారుల ఈఈ శంకర్‌రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార రంగంలో ప్రతిఒక్కరు అభివృద్ధి చెందాలి

– మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, డిసెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధిః** వ్యాపార రంగంలో ప్రతిఒక్కరు అభివృద్ధి చెందాలని అభివృద్ధి చెందడం ద్వారా వారి ఆర్థిక వనరులు పెరుగుతాయని ఆంధ్ర ప్రదేశ్ న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శనివారం స్థానిక నూనెపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీ షాపులలో మార్కెట్ ప్రసాద్, దీలిప్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన టి రామన ్న అండ్ సన్స్ కూరగాయల హోల్‌సెల్ అండ్ రిటైల్ షాపును మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ ప్రసాద్ హోల్‌సెల్ అండ్ రిటైల్ కూరగాయల షాపును ప్రారంభించడం చాల సంతోషంగా ఉందని వీరు ఇలాగే దిన దినాభివృద్ధి చెందాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుంకన్న, బ్యాంకు తిమ్మయ్య, సాయిరాం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నగళ్ళపాడులో చోరీ

–4 తులాల బంగారు, రూ.25 వేలు నగదు అపహరణ



**చాగలమర్రి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** మండలంలోని నగళ్ళపాడు గ్రామంలో ఓ ఇంట్లో ఏవరు లేని సమయంలో దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న 4 తులాల బంగారు, రూ.25 వేలు నగదు అపహరించినట్లు బాధితుడు తెలిపారు. బాధితుడు మౌలాలి తెలిపిన వివరాల మేరకు తాను స్కూల్‌కు వెళ్లడంతో తన భార్య పొలానికి వెళ్లిన సమయంలో ఇంటివద్ద ఏవరు లేకపోవడంతో ఇంటితాళాలు పగలగొట్టి ఇంట్లో వున్న బీరువాను పగలగొట్టి అందులో నగదు, 4 తులాల బంగారు దొంగలించినట్లు తెలిపారు. తాము ఇంటికి వచ్చేసరిగా బీరువా తాళాలు తెరిచిఉండడంతో అందులో డబ్బు బంగారు పోయిందని లబోదిబోమంటూ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయగా హెడ్‌కానిస్టేబుల్ శంకర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ట్యాంకర్ లారీలు ఢీ

– ఒకరు మృతి



**బనగానపల్లె, డిసెంబర్28, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని దద్దణాల జుర్రేరు ప్రాజెక్టు సమీపంలో కాలువ దగ్గర ఉన్న మలుపు వద్ద శుక్రవారం రాత్రి సమయంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుందని ఎస్ఐ దుగ్గిరెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ఎదురెదురుగా ట్యాంకర్ లారీలు ఢీకొని కర్నాటక రాష్ట్రం యాదగిరి జిల్లాకు చెందిన డ్రైవర్ రమేష్(28) మృతి చెందినట్లు తెలిపారు. ఇంకొక లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. ఈ మేరకు సంఘటన స్థలానికి చేరుకుని రమేష్ భౌతికకాయాని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

**నంద్యాల హాస్పటల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** బడి ఈడు పిల్లలు అందరు బడిలోనే ఉండాలని పిల్లలను పనిలో పెట్టుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా బాలల సంరక్షణ అధికారిణి డి.స్వప్నప్రియదర్శిని తెలిపారు. శనివారం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకై హెర్డ్స్ (హెల్త్ ఎడ్యూకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సోసైటి) స్టార్ సోసైటి మరియు జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతిదేవి, హెర్డ్స్ సంస్థ అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్, కో-ఆర్డీనేటర్లు ఇసాక్, ఫిలోమిన్‌రాజు, సంపత్‌కుమార్, స్టార్ సోసైటి అధ్యక్షుడు సుబ్బరాయుడు, ఎఎస్సైలు మాణిక్యమ్మ, వేణుగోపాల్ తమ సిబ్బందితో కలిసి వివిధ షాపుల్లో, మెకానిక్ షెడ్, మార్కెట్ ప్రాంతాలలో తతనిఖీలు చేశారు. ఆర్టీసీ బస్టాండ్, సంజీవనగర్, గాంధీచౌక్, కల్పనా సెంటర్, నూనెపల్లి, చామకాలువ, రైల్వేస్టేషన్ ప్రాంతంలో పర్యటించి బాల కార్మికులను, బిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి దాదాపు 15 మంది పిల్లలను రిస్క్యూ చేశారు. అనంతరం పట్టుబడిన పిల్లలను వారి తల్లిదండ్రులకు, షాపు యజమానులకు స్థానిక జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ కార్యాలయంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట హాజరుపరిచారు. సిధబ్ల్యూసి చైర్‌పర్సన్ జుబేదాబేగం, సభ్యులు సంజీవరెడ్డి, మధుసుధాకర్ వారందరికి అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతు తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపి వారికి బంగారు భవిషత్తును ఇవ్వాలని, బడికి పంపక పోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రేషన్‌కార్డు, తొలగించడం జరుగుతుందన్నారు. షాపు యజమానులు ప్రభుత్వ నిభంధనలు తప్పక పాటించి సహాకరించాలన్నారు.

## జగన్ అవినీతి వల్లే విద్యుత్ చార్జీల పెంపు

– ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు



**పత్తికొండ, డిసెంబరు 28, ప్రభాతవార్త**
ఐదేళ్ల పాలనలో పదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై 32వేల కోట్ల విద్యుత్ భారం మోపిన ఘనత అప్పటి మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విదు ్యత్ ప్లాంట్‌లో పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేయకపోవడం, విద్యుత్ సరఫరా చేసి ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వంటి ఎన్నో కారణాలతో విద్యుత్ కొరత ఏర్పడగా అధిక ధరలకు వేరే రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోలు చేసి జగన్ ప్రజలపై రూ.32వేల కోట్ల అదనపు బారాన్ని మోపాడన్నారు. నేడు టిడిపి వల్ల విద్యుత్ చార్జీలు పెరిగాయంటూ వైసిపి ధర్నాలకు పిలుపునివ్వడం హాస్యాస్పదమన్నారు.

## హమాలీ యూనియన్ గౌరవ అధ్యక్షురాలుగా గుడిసె ఆది కృష్ణమ్మ

**ఆదోని, డిసెంబరు 28, ప్రభాతవార్త**
సెంట్రల్ వేర్‌హౌస్ గోడౌన్ హమాలీ యూనియన్ నూనత కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ఈ కమిటీ నందు తెదేపా మాజీ ఇంచార్ జ్ గుడిసె ఆది కృష్ణమ్మ సెంట్రల్ వేర్‌హౌస్ గోడౌన్ హమాలీ సంఘం గౌరవ అధ్యక్షురాలుగా మరియు అధ్యక్షులుగా కృష్ణ, కార్యదర్శిగా అంజి, ఉపాధ్యక్షులుగా జి కిష్టప్ప, సహాయ కార్యదర్శిగా మారెప్ప, కోశాధికారిగా దానప్ప, సలహాదారులుగా ఎన్ ఉరుకుంద, రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన గౌరవ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ దాదాపు 50సం॥లుగా ఆదోనిలో నడిబొడ్డులో ఉన్నటువంటి సెంట్రల్ వేర్‌హౌస్ ఆదోని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఉందని ఇందులో కూలీ పనిచేస్తూ నివాసమున్నటువంటి నిరుపేద హమాలీల కడుపు కొట్టేందుకు గత వైసిపి ప్రభుత్వంలో సెంట్రల్ వేర్ హౌస్ బియ్యం రాకుండ కొంతమంది వైసిపి నాయకులకు కాంట్రాక్ట్ ఒప్పందం కుదిరించినారని అప్పటి వైసిపి ప్రభుత్వంలో నాయకులు నిరుపేద హమాలీల కడుపు కొట్టేందుకు కుట్ర పన్నారన్నారు. ఇందులో భాగంగానే బియ్యం రవాణా అక్కడకు రావడం జరిగిందని నియోజకవర్గ ఎమ్మెల్యే పార్థసారథి వాల్మీకి దృష్టికి సెంట్రల్ వేర్‌హౌస్ గోడౌన్ హమాలీల సమస్యలు తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెబి రాము, రమేష్, నరసింహులు, మల్లికార్జున, ఉరుకుంద, భీమన్న, ఈరన్న, రాము, సి అంజి, రమేష్, ముని తదితరులు పాల్గొన్నారు.

## మా ప్రభుత్వంలో అబద్ధపు హామీలు ఉండవు

– విద్యుత్ ఛార్జీలపై ఆందోళన చేయడం వెర్రితనం
– టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి



**మాధవరం(మంత్రాలయం), డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ప్రస్తుత మా కూటమి ప్రభుత్వం హాయాంలో ప్రజలకు అబద్ధపు హామీలు ఉండవని, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యుత్ ఛార్జీలపై ఆందోళన చేయడం తన వెర్రితనమని మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో అనాలోచిత విద్యుత్ ఒప్పందాల కారణంగా రాష్ట్ర ప్రజల నెత్తిన సుమారు రూ.15,485 కోట్లు భారం పడిందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ సకాలంలో పూర్తిచేయక పోవడంతో రూ.4,737 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో మైలవరం సోలార్ ప్లాంట్‌పై దాడిచేసి విధ్వంసం చేశారన్నారు. విద్యుత్ సంస్థలపై రూ.49 వేలకోట్లు అప్పుచేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. కావున ఇప్పటికైనా వైసిపి నాయకులు వివరాలు పూర్తిగా తెలుసుకోవాలన్నారు.

# నల్లమలలో వేట ఆగదు... వన్యప్రాణుల మూగ రోదన పట్టేది ఎవరికి...!?

: ఎంత మంది సిబ్బంది ఉన్న ఆగని స్మగ్లరుల వేట
: ఎన్ని చట్టాలు అమలు చేసిన మాట వినని వేటగాళ్లు, స్మగ్లర్లు
: పుష్ప-2 సినిమాను తలపించే విదంగా నల్లమలలో స్మగ్లింగ్ వేట





**ఆత్మకూరు, డిసెంబర్28, ప్రభాతవార్త:** నల్లమలలో వన్యప్రానుల సంరక్షణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయాలు ఖర్చు చేయనున్నాయి. ఈ నేపథ్యంలోనే పెద్దపులుల అభయారణ్యంలోని నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వులో అటవీశాఖ అధికారుల పనితీరు నామమాత్రంగా ఉందని చెప్పవచ్చు. వన్యప్రానుల చట్టం 1972 అమలు చేసిన్నప్పటికి స్మగ్లరుల వేట వన్యప్రానుల వేట ఆగడం లేదని చెప్పవచ్చు. ఒకవైపు అటవీశాఖ అధికారులు ప్రొటెక్షన్ వచ్చర్లు ఎంత మంతి ప్రభుత్వ ఉదో ్యగులు ఉన్న వీరిని ఆదుపులోకి చేయకలేక పోతున్నారు. గత రెండు వారాలలో నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలో వన్యప్రానుల జీవితగాద మాంసం ముద్దలుగా మారుతున్నాయి. కొందరు అక్రమార్కులు వన్యప్రానులను వ్యాపారంగా మలుచుకోని స్మగ్లింగ్ వ్యాపారంగా కొనసాగిస్తున్నారు. అటవీశాఖలో నిఘా విభాగాలు 24గంటలు విధులు నిర్వహించిన్నప్పటికి అడవులు, గ్రామాలు దాటి పట్టణాలలో అటవీ మాంసం విక్రయాలు ప్లాస్టిక్ కవరులలో దర్శనం ఇస్తునా ్నయి. ఆత్మకూరు పట్టణంలోని కొత్తపేట సమీపంలో ద్విచక్ర వాహనంపై ఇద్దరు వేటగాళ్లు మాంసం తీసుకెళ్తున్న క్రమంలో అటవీశాఖ అధికారులు గుర్తించి వెంటపడడంతో ఆ మాంసంను సంచిని వదలి వేసి పరారిలో ఉన్నట్లు సమాచారం. గతంలో వన్యప్రానుల వేటలో నేరచరిత్ర ఉన్న స్మగ్లరుల కదలికలపై అటవీశాఖ అధికారులు నిఘా ఉంచకపోవడంపై వీటిన్నంటికి దారి తీస్తుందా అనే విషయం తెలియాల్సి ఉంది. నాటుతుపాకులతో వన్యప్రానులను వేటాడి పట్టుబడిన సందర్బాలు ఎన్నో ఉన్నాయి. అటవీ చట్టాలను అవగాహన కల్పిస్తున్న కొందరిలో మార్పూ రావడం లేదు. అటవీశాఖ అధికారులు ఉన్న స్మగ్లింగ్ కొనసాగుతునే ఉంది. నల్లమలలో పుష్ప-2 సినిమాను తలపించే విదంగా టేకు స్మగ్లింగ్ ప్రారంభించారు. సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు టేకు కల్పను స్వాదీనంచేసుకోని డివిజన్‌లోని కలప డిపోకు తరలించిన్నట్లు సమాచారం. వెలుగోడు రేంజ్‌లో టేకు కలప వేట కొనసాగుతున్నట్లు సమాచారం. ఏదిఏమైన్నప్పటికి వన్యప్రాణుల సంరక్షణ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉన్నప్పటికి కొందరు మూగ జీవాలతో వ్యాపారం చేయాలనే అక్రమార్కులో ఎలాంటి మార్పూ రావడం లేదు. అటవీశాఖ అధికారులు వేట ఆగదు వన్యప్రాణుల మూగరోదన పట్టేది ఎవరికి అంటూ పలువురు పర్యావరణ వన్యప్రానుల ప్రేమికులు వాపోతున్నారు.

**ఈ విషయంపై ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటి డైరెక్టర్ సాయిబాబును ప్రభాతవార్త చరవాణి ద్వారా వివరణ కోరగా...**



ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలోని వెలుగోడు రేంజ్‌లో టేకు కలప దొరికిన విషయం వాస్తవమేనని అన్నారు. దాని విలువ అంచన వేసిన తర్వాత మీడియాకు సమాచారం అందిస్తామని అన్నారు. వన్యప్రాణులను వేటాడి మాంసంను హోటల్స్‌కు సరఫరాచేస్తున్న విషయాని డిప్యూటి డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఈ విషయంపై అటవీశాఖ సిబ్బంది ఎక్కడా నిర్లక్ష్యం చేయకుండా విధి నిర్వహణలో ముందుకు వెళ్తూ ఎప్పటికప్పుడు పట్టుపడిన వేటగాళ్లపై కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. బైర్లూటి, వెలుగోడు, ఆత్మకూరు, నాగులూటి రేంజ్‌ల పరిధిలో ఇప్పటి వరకు కేసులు నమోదు చేశామని అన్నారు. త్వరలోనే అన్ని విషయాలు మీడియాకు అందించే విదంగా చొరవ తీసుకుంటామని తెలిపారు.